


ముగ్గురూ.. ముగ్గురే!



బుద్దా వెంకన్న

దేవినేని ఉమామహేశ్వరరావు

వంగవీటి రాధాకృష్ణ

ఎమ్మెల్సీ పదవికి ఉమ్మడి కృష్ణాజిల్లా నుంచి ప్రధానంగా పోటీ

బుద్దా వెంకన్న, దేవినేని ఉమా, వంగవీటి రాధాకృష్ణల్లో ఎవరికి చాన్స్?

త్వరలో ఎన్నిక జరగనున్న ఎమ్మెల్సీ స్థానాలకు పోటీ పడుతున్న ఉమ్మడి జిల్లాలోని ఆశావహుల్లో హైటెన్షన్ నెలకొంది. ఎన్టీఆర్ జిల్లా నుంచే ప్రధాన పోటీ ఉంది. ఈ జిల్లా నుంచి ముగ్గురు నేతలు రేసులో ఉన్నారు. వీరిలో బుద్దా వెంకన్న, దేవినేని ఉమామహేశ్వరరావు, వంగవీటి రాధాకృష్ణ పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నాయి. ఈ ముగ్గురిలో ఖచ్చితంగా ఎవరో ఒకరికి పార్టీ అధిష్ఠానం ఎమ్మెల్సీ స్థానం కల్పించాల్సిన పరిస్థితి నెలకొంది. సామాజిక వర్గాల సమీకరణ ఒక్కటే కాకుండా.. క్లిష్టకాలంలో దాడులను ఎదుర్కొనటంతో పాటు పార్టీని బలోపేతం చేయటం, వివిధ వర్గాలను పార్టీ వైపు తీసుకువచ్చేలా చేయటంలో ఈ ముగ్గురి పాత్ర ప్రధానంగా ఉంది. ఈ ముగ్గురిలో అధిష్టానం ఆశీస్సులు ఎవరికి దక్కబోతున్నాయన్నది వేచి చూడాల్సిందే.

(ఆంధ్రజ్యోతి, విజయవాడ): త్వరలో ఎన్నిక జరగనున్న ఎమ్మెల్సీ పదవిని బుద్దా వెంకన్న గట్టిగా ఆశిస్తున్నారు. పార్టీ క్లిష్ట పరిస్థితుల్లో బుద్దా వెంకన్న విజయవాడలో సాగించిన పోరాటాలను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర విభజన తర్వాత అధికారంలోకి వచ్చిన వెంటనే బుద్దా వెంకన్నకు చంద్రబాబు ఎంతో గుర్తింపునిచ్చారు. విజయవాడ నగరంతో పాటు పశ్చిమ ఎన్టీఆర్ జిల్లా ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ కష్టాలను దృష్టిలో పెట్టుకుని కనకదుర్గ గుడి దగ్గర ఫ్లై ఓవర్ ఏర్పాటు కోసం బుద్దా వెంకన్న చేసిన పోరాటం ఆ రోజుల్లో ఏడు నియోజకవర్గాల ప్రజలను పార్టీకి దగ్గరయ్యేలా చేసింది. బుద్దా వెంకన్న కృషికి నాడు చంద్రబాబు మెచ్చి ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు. నారా లోకేశ్‌ను మంత్రివర్గంలోకి తీసుకురావాలని మొట్టమొదటిసారిగా డిమాండ్ చేసింది కూడా బుద్దా వెంకన్నే కావటం గమనార్హం. గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో అరాచకాలపై గళమెత్తారు. వెంకన్నపై వైసీపీ ప్రభుత్వ హయాంలో 37 కేసులు కూడా పెట్టారు. అప్పట్లో బరి తెగించి మాట్లాడే విజయసాయిరెడ్డి,

ఆశావహుల్లో ఎన్టీఆర్ జిల్లా వారే ఎక్కువ

ఎమ్మెల్సీపై ఎడతెగని ఉత్కంఠ

కొడాలి నాని, వల్లభనేని వంశీమోహన్‌లకు గట్టి కౌంటర్లు ఇస్తూ పార్టీని దీటుగా ఉనికిలో ఉంచారు. టీడీపీ ఆఫీసులపై దాడులకు తెగబడిన సందర్భంలోనే చంద్రబాబు ఇంటిపై జోగి రమేష్ దాడికి ప్రయత్నం చేస్తే బుద్దా వెంకన్న ధైర్యంగా జోగిని ఎదుర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ అరాచకాలను ప్రశ్నించినందుకు బుద్దా వెంకన్న, బొండా ఉమాలపై వైసీపీ మూకలు దాడికి పాల్పడ్డాయి. ఈ ఘటన నుంచి బుద్దా వెంకన్న తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. ఎన్టీఆర్ జిల్లాలో బలమైన బీసీ నేతలకు ఎలాంటి పదవి కూడా దక్కలేదు. ఎంపీ, ఎమ్మెల్యేల్లో బీసీ వర్గానికి ప్రాతినిధ్యం లేదు. దీంతో ఆ వర్గానికి చెందిన బుద్దా వెంకన్న ఎమ్మెల్సీ పదవిని ఆశిస్తున్నారు.

అంకితభావం కలిగిన నేత దేవినేని ఉమా

టీడీపీ మరో ముఖ్యమైన నేత, ఉమ్మడి కృష్ణాజిల్లా పూర్వ అధ్యక్షుడు అయిన దేవినేని ఉమామహేశ్వరరావు కూడా ఎమ్మెల్సీ ఆశావహుల్లో ఉన్నారు. దేవినేని గురించి పరిచయం అక్కరలేదు. రాష్ట్రంలో పార్టీ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు ఉమ్మడి కృష్ణాజిల్లాలో దేవినేని జరిపిన పోరాటాలు తెలియందికాదు. సాగునీటి సమస్యలు, ప్రభుత్వాల అక్రమాలపై ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అలుపెరగని పోరాటాలు చేశారు. ఎన్నో రైతాంగ పోరాటాలకు నాయకత్వం వహించారు. దీనికి గుర్తింపుగా రాష్ట్ర విభజన తర్వాత టీడీపీ అధికారంలోకి రాగానే దేవినేని ఉమామహేశ్వరరావుకు జలవనరుల శాఖ మంత్రిగా చంద్రబాబు పదవి ఇచ్చారు. మంత్రి పదవిలో ఉండగా ఆయన నాయకులు, కార్యకర్తలకు కాస్త దూరం అయ్యారు. కిందటి వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రతిపక్షంలో

మిగతా 6లో..

నేడు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్

- గుంటూరు ఏసీ కాలేజీలో ఉదయం 8 గంటలకు ప్రారంభం
- ఫలితం రావటానికి రెండు, మూడు రోజులు పట్టే అవకాశం

(ఆంధ్రజ్యోతి, విజయవాడ): అమరావతి రాజధాని ప్రాంతంలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఉమ్మడి కృష్ణా-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు సోమవారం గుంటూరులోని ఏసీ కాలేజీలో ఉదయం 8 గంటలకు ప్రారంభం కానుంది. కూటమి బలంపై ఆలపాటి రాజేంద్రప్రసాద్, ప్రజా సంఘాలు, ఉద్యోగులపై కేఎస్ లక్ష్మణరావు నమ్మకం పెట్టుకున్నారు. పోలింగ్ రోజున కూడా ఎవ్వరికీ ఏకపక్ష వాతావరణం కనిపించకపోవటంతో పోరు హోరాహోరీగా ఉంటుందని భావిస్తున్నారు. ఓట్ల లెక్కింపు పూర్తి కావటానికి రెండు నుంచి మూడు రోజుల సమయం పట్టే అవకాశం ఉందని తెలుస్తోంది. రెండు ఉమ్మడి జిల్లాల్లో కలిపి 2.40 లక్షల ఓట్లు పోల్ కావటంతో ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం వరకు బ్యాలెట్ బాక్సుల నుంచి బ్యాలెట్లను తీసి వాటిని ట్రేలలో పెట్టుకోవటానికే సమయం సరిపోతుందని భావిస్తున్నారు. తొలి ప్రాధాన్యతలోనే ఫలితం తేలే అవకాశం ఉంటే కనుక మంగళవారం సాయంత్రం నాటికి విజేత ఎవరన్నది తేలనుంది. అదే రెండో ప్రాధాన్యత కూడా లెక్కించాల్సి వస్తే మాత్రం బుధవారం సాయంత్రం కానీ ఫలితం వెల్లడయ్యే అవకాశం ఉండదు. పోలైన ఓట్లలో సగానికి పైగా ఏ అభ్యర్థికి ఓట్లు వస్తాయో ఆ అభ్యర్థి విజేతగా నిలుస్తారు. తొలి ప్రాధాన్యత లెక్కింపులో ఖచ్చితంగా 50 శాతం ఓట్లు వచ్చి ఉండాలి. యాభై శాతం ఓట్లు రాకపోతే రెండో ప్రాధాన్యత ఓట్లు లెక్కిస్తారు. రెండో ప్రాధాన్యతకు వెళ్లే ముందు చివరిస్థానంలో ఎవరైతే ఉంటారో వారిని ఎలిమినేట్ చేస్తారు. ఇలా ప్రతి ప్రాధాన్యతకు వెళ్లినప్పుడల్లా చివరి స్థానంలో ఉన్న వారిని ఎలిమినేట్ చేస్తారు. చివరికి ఇద్దరు అభ్యర్థులకు 50 శాతం రాకపోతే .. ఎలిమినేట్ చేసిన అభ్యర్థులలో ఎవరికి ప్రాధాన్యతా క్రమంలో ఓట్లు వచ్చాయో లెక్కపెట్టి వాటిని ఆయా అభ్యర్థులకు కలిపి అభ్యర్థిని విజేతగా ప్రకటిస్తారు.



ల్యాంకో లైసెన్స్ ఓ మిస్టరీ!

వివాదాస్పదంగా వెస్ట్ బైపాస్‌లో ల్యాంకో పవర్ లైన్ షిఫ్టింగ్ వ్యవహారం

ల్యాంకో లైసెన్స్‌పై స్పష్టత ఇవ్వని రాష్ట్రంలోని శాఖలు

తాజాగా కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ సెక్రటరీని వివరణ కోరిన ధర్మాసనం

విజయవాడ వెస్ట్ బైపాస్‌లో అంతర్భాగంగా ఉన్న ల్యాంకో ట్రాన్స్‌మిషన్ హైటెన్షన్ పవర్ లైన్స్ వివాదం రోజుకో మలుపు తిరుగుతోంది. ల్యాంకో లైన్స్‌కు పార్లమెంట్‌లో చేసిన 164 చట్టం ప్రకారం లైసెన్స్ ఉన్నదీ, లేనిదీ ఏ శాఖ కూడా నిర్ధారించటం లేదు. దీంతో లైసెన్స్ ఉన్నట్టుగా భావించి లైన్‌లాస్ చార్జీలు రూ.14 కోట్ల మేర చెల్లింపులు చేయటం మరింత వివాదాస్పదంగా మారుతోంది. తాజాగా కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ సెక్రటరీని ల్యాంకో లైసెన్స్‌పై ధర్మాసనం వివరణ కోరడం చర్చనీయాంశమైంది.

(ఆంధ్రజ్యోతి, విజయవాడ): విజయవాడ వెస్ట్ బైపాస్ రోడ్డులో ల్యాంకో పవర్ లైన్ షిఫ్టింగ్ వ్యవహారం ఆది నుంచి అనేక వివాదాలకు కారణమవుతోంది. ల్యాంకో పవర్ ప్లాంట్ కొనసాగుతున్న దశలో అప్పటి యాజమాన్యం ఇచ్చిన లేఖ, డిజైన్ ప్రకారం జాతీయ రహదారుల సంస్థ (ఎన్‌హెచ్) షిఫ్టింగ్ పనులకు రూ.36 కోట్ల వ్యయంతో టెండర్లు పిలిచింది. అప్పట్లో ల్యాంకోకు ఇచ్చిన అలైన్‌మెంట్‌పై విద్యుత్ శాఖ అధికారుల సంతకాలు ఏవీ లేకపోవటం పలు అనుమానాలకు తావిచ్చింది. జాతీయ రహదారుల సంస్థ రంగంలోకి దిగటానికి కొంత సమయం పట్టింది. ఈ లోపు ల్యాంకో పవర్ ప్లాంట్ మూసివేతకు గురైంది.

మూడు భాగాల అమ్మకాలు

ల్యాంకో దివాళా తీయటంతో నేషనల్ కమిషన్ ఆఫ్ లా ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్‌టీ) ఒక లిక్విడేటర్‌ను నియమించింది. ల్యాంకో ఎవరికైతే అప్పులు ఉందో ఆ బకాయిలను తీర్చటానికి ఎన్‌సీఎల్‌టీ నియమించిన లిక్విడేటర్ ఆ ఆస్తులను అమ్మే బాధ్యతలు నిర్వహించాల్సి ఉంది. తనకు అప్పగించిన బాధ్యతల ప్రకారం ల్యాంకో పవర్ ప్లాంట్‌ను మూడు భాగాలుగా ఆక్షన్‌కు పెట్టడం జరిగింది. ఇందులో ఒక భాగాన్ని రాధా సంస్థ, రెండో భాగాన్ని రిలయన్స్ సంస్థ, మూడో

మిగతా 6లో..

చంద్రయాన్-3 అద్భుత విజయం

- చంద్రయాన్ 4కు సోపానం
- 'ఆంధ్రజ్యోతి'తో మిషన్ డైరెక్టర్ మోటమర్రి శ్రీకాంత్

6లో



సమస్యలపై సీపీఎం ప్రజా చైతన్య యాత్రలు

- 8 నుంచి 17వ తేదీ వరకు యాత్రలు
- 22 నుంచి మహాజర్లు, ధర్నాలు

6

అతిపెద్దగా..

అమరావతికి మణిహారంగా ఓఆర్ఆర్ నిర్మాణం

ఉమ్మడి రాష్ట్రంలో రాజధాని హైదరాబాద్ చుట్టూ దేశంలోనే అతిపెద్ద అవుటర్ రింగురోడ్డును నిర్మించిన చంద్రబాబు.. విభజిత రాష్ట్ర రాజధాని అమరావతి చుట్టూ అంతకన్నా పెద్ద అవుటర్ రింగు రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. 190 కిమీ పొడవు, 70 మీటర్ల వెడల్పుతో 6 వరసలుగా అమరావతికి మణిహారంగా నిర్మించనున్నారు. ఏడు నెలల్లో టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి ఏడాదిలోపు పనులు ప్రారంభించటానికి చర్యలు తీసుకుం టున్నారు.



అమరావతి అవుటర్‌రింగ్ రోడ్డు

190 కిమీ పొడవు.. 70 మీటర్ల వెడల్పు.. 6 వరసలు

- ఏడు నెలల్లో టెండర్లు.. ఏడాదిలోగా పనులు ప్రారంభం
- మొత్తం ఖర్చు కేంద్రమే భరించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక

(ఆంధ్రజ్యోతి, మంగళగిరి): అవుటర్ రింగు రోడ్డు ఏర్పాటుతో ప్రపంచం, దేశంలో చాలా నగరాలు స్వల్ప వ్యవధిలోనే ఎంతగానో అభివృద్ధి చెందాయి. ఈ పరిస్థితుల్లో రాజధాని అమరావతి నగర నిర్మాణ పనులతోపాటు ఏకకాలంలో అవుటర్‌రింగు రోడ్డును భారీస్థాయిలో నిర్మించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పట్టుదలతో ఉన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో రాజధాని హైదరాబాద్ చుట్టూ దేశంలోనే అతిపెద్ద అవుటర్‌రింగురోడ్డును నిర్మించిన చంద్రబాబు.. విభజిత రాష్ట్ర రాజధాని అమరావతి చుట్టూ అంతకన్నా పెద్ద అవుటర్ రింగు రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. పైగా రాష్ట్ర ప్రభుత్వానికి నయాపైసా ఖర్చు లేకుండా మొత్తం ఖర్చును కేంద్ర ప్రభుత్వమే భరించేలా ప్రణాళికను రూపొందించి అమలు చేస్తున్నారు. సుమారు 190 కిలోమీటర్ల నిడివిలో ఏర్పాటయ్యే ఈ ఓఆర్ఆర్ 70 మీటర్ల వెడల్పుతో ఆరు వరసలతో దేశంలోనే అతిపెద్ద ఓఆర్ఆర్‌గా నిలవబోతుంది. అమరావతికి మణిహారంగా నిలిచే ఓఆర్ఆర్ ప్రాజెక్టును ఏడాదిలోగా పట్టాలెక్కించి ఆపై మూడేళ్లలోగా పూర్తి చేయాలన్నది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంకల్పంగా ఉంది. భూసేకరణ ప్రక్రియను సత్వరమే ప్రారంభించి వచ్చే ఏడు మాసాలలోగా టెండర్ల ప్రక్రియను కూడా పూర్తి చేయాలని ఎన్‌హెచ్ఏఐ భావిస్తుంది. ఆపై నాలుగైదు మాసాల్లోగా నిర్మాణ పనులను మొదలెట్టాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఓఆర్ఆర్ నిర్మాణానికి సుమారు 4,205 ఎకరాలు అవసరమని ప్రాథమికంగా అంచనా వేస్తుండగా, అందులో సుమారు 306 ఎకరాల వరకు ప్రభుత్వ భూములు ఉన్నాయి. దీంతో 3,899 ఎకరాలను సేకరిస్తే సరిపోతుందని భావిస్తున్నారు.

మూడు దశలు.. 11 ప్యాకేజీలుగా..

ఓఆర్ఆర్‌ను 11 ప్యాకేజీలుగా విభజించి మూడు దశలుగా నిర్మించాలని నిర్ణయించారు. ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల నుంచి గుంటూరు జిల్లా పొత్తూరు వరకు 63 కిలోమీటర్ల పొడవునా మొదటి దశలో పనులను చేపట్టబోతున్నారు. ఇందులో కృష్ణానదిపై పల్నాడు జిల్లా బలుసుపాడు- కృష్ణాజిల్లా మున్నలూరు మధ్య ఓఆర్ఆర్‌కు పశ్చిమ దిశగా 3.15 కి.మీల పొడవున కొత్త వంతెనను నిర్మిస్తారు. రెండో దశలో గుంటూరు జిల్లా పొత్తూరు నుంచి కృష్ణాజిల్లా పొట్టిపాడు వరకు మరో 65 కిలోమీటర్ల నిడివిలో నిర్మాణ పనులను చేపడతారు. ఈ దశలో కృష్ణానదిపై ఓఆర్ఆర్‌కు తూర్పు దిశలో గుంటూరు జిల్లా మున్నంగి- కృష్ణాజిల్లా వల్లూరుపాలెం మధ్య 4.8 కిలోమీటర్ల పొడవునా వంతెనను నిర్మిస్తారు. మూడో దశలో పొట్టిపాడు నుంచి ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల వరకు 62 కిలోమీటర్ల పనులను చేపట్టి ఓఆర్ఆర్‌ను పూర్తి చేస్తారు. మూడోదశలోనే జికొండూరు సమీపంలో 4.4 కిలోమీటర్ల పొడవున టన్నెల్ నిర్మాణం జరగనున్నది.

కృష్ణాడెల్టాకు మహర్దశ

అమరావతి ఓఆర్ఆర్‌తోపాటు మరో రెండు లింకురోడ్లను అనుసంధానంగా నిర్మించాలని ఎన్‌హెచ్ఏఐ ప్రతిపాదించింది. చినకాకాని వద్ద ఎన్‌హెచ్-16లో కలుస్తున్న విజయవాడ పశ్చిమ బైపాస్‌ను తూర్పు దిశగా సుమారు 17 కిలోమీటర్లు పొడిగిస్తూ ఆరులేన్ల రహదారిని నందివెలుగు వరకు నిర్మించాలని ఎన్‌హెచ్ఏఐ

మిగతా 6లో..

నేటి నుంచి ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్షలు

- ఉమ్మడి జిల్లాలో 166 పరీక్ష కేంద్రాల ఏర్పాటు
- హాజరుకానున్న 58,851 మంది విద్యార్థులు



(ఆంధ్రజ్యోతి, విజయవాడ): ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభంకానున్నాయి. పరీక్షలకు ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉమ్మడి జిల్లాలోని 166 కేంద్రాల్లో జరిగే పరీక్షలకు 58,858 మంది విద్యార్థులు హాజరు కానున్నారు. ఎన్టీఆర్ జిల్లాలో 37,979 మంది, కృష్ణాజిల్లాలో 20,879 మంది విద్యార్థులు ఉన్నారు. అత్యధికంగా పెనమలూరు జోన్‌లో విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. గంపలగూడెంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రాన్ని సమస్యాత్మకంగా గుర్తించారు. అన్ని కేంద్రాల్లో సీసీ కెమెరాలు అమర్చారు. పరీక్షా కేంద్రాల వద్ద అవాంచనీయ ఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయనున్నారు. మాల్ ప్రాక్టీస్‌కు అవకాశం లేకుండా ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్‌లను సిద్ధంచేశారు.

గిన్నిస్ రికార్డే లక్ష్యం.. మెప్మా ఆరాటం!

- పచ్చళ్లు, సబ్బులు కొనాలంటూ వాట్సప్ సందేశాలు
- డ్వాక్రా సభ్యులపై ఆర్పీల ఒత్తిడి

6లో



ఇఫ్తార్ (సాయంత్రం): 6-19 (సోమ)
సహర్ (ఉదయం): 5-05 (మంగళ)

● ఉపవాస దీక్ష



రంజాన్ ఉపవాస దీక్షలు ప్రారంభమయ్యాయి. ఆదివారం పామర్రు మసీదులో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సాయంత్రం ఉపవాస దీక్షను విరమించి రోజా స్వీకరించారు.

త్వరలో రవితేజతో సినిమా తీస్తాం

- సినీ రచయిత ప్రసన్నకుమార్

6లో

మరో శిశువును సంరక్షించిన పోలీసులు

ఇంద్రకీలాద్రిపై భక్తుల రద్దీ

6లో



చంద్రయాన్-3 అద్భుత విజయం

ఇంటర్వ్యూ..

» చంద్రయాన్ 4కు సోపానం

» 'ఆంధ్రజ్యోతి'తో మిషన్ డైరెక్టర్ మోటమర్రి శ్రీకాంత్

(మచిలీపట్నం టౌన్-ఆంధ్రజ్యోతి)



చంద్రయాన్ 3 ఇస్రో చేసిన ఒక అద్భుతమని మిషన్ డైరెక్టర్ మోటమర్రి శ్రీకాంత్ పేర్కొన్నారు. మచిలీపట్నంలో తాను చదువుకున్న నిర్మలా స్కూల్‌లో రెండు రోజులు గడిపేందుకు వచ్చిన ఆయనను 'ఆంధ్రజ్యోతి' పలుకరించగా పలు ఆసక్తికర విషయాలు చెప్పారు. ఆయన సెయింట్ ఫ్రాన్సిస్ స్కూల్‌లో 3 నుంచి 6వ తరగతి వరకు చదివారు. 7 నుంచి 10వ తరగతి వరకు నిర్మలా హైస్కూల్‌లో, ఇంటర్, డిగ్రీ మొదటి సంవత్సరం మచిలీపట్నం హిందూ కళాశాలలో చదివారు. విశాఖపట్నంలో డిగ్రీ పూర్తి చేశారు. ఆంధ్రా యూనివర్సిటీలో ఎంఎస్సీ ఎలక్ట్రానిక్స్ పూర్తిచేశారు. ఇండోర్‌లో అహల్య యూనివర్శిటీలో ఎంటెక్ చేశారు. 2003లో ఇస్రోలో సైంటిస్టుగా చేరారు. అలా అంచెలంచెలుగా ఎదుగుతూ చంద్రయాన్-3 కోసం నాలుగేళ్ల పనిచేశారు.



? చంద్రయాన్ 3లో మీరు విజయం ఎలా సాధించగలిగారు.

● చంద్రయాన్-2లో వైఫల్యాలు చంద్రయాన్-3లో విజయానికి సోపానాలయ్యాయి. చంద్రయాన్-2, 3లలో పదేళ్లకుపైగా వివిధ అంశాలపై మా టీమ్ శ్రమించింది. శ్రమకు తగ్గ ఫలితం లభించింది.

? చంద్రయాన్-3 ప్రయోగంలో మీ అనుభవాలు.

● సభ్యులందరం కలిసి టీమ్ వర్క్‌గా పనిచేశాం. కొన్ని సంవత్సరాలు భార్య, పిల్లలకు దూరంగా ఉండిపోయాం. చంద్రయాన్-2లో ఒక దెబ్బ తగలడంతో చంద్రయాన్-3పై ఎక్కువ సేపు ఏకాగ్రతతో పరిశ్రమించాం. చంద్రయాన్-3 విజయవంతంతో జట్టు సభ్యుల ఆనందం ఇంతా అంతా కాదు.

? చంద్రయాన్-3 లక్ష్యాలను ఎలా సాధించారు.

● విదేశీ సైంటిస్టులతో భారతీయ సైంటిస్టులు సమంగా పోటీపడగలరని నిరూపించగలిగాం. చంద్రుని ఉపరితలంపై ల్యాండిగ్ చేయడంతో పాటు ఒక రోవర్‌ను కూడా తిరిగే విధంగా చేశాం. ఈ రోవర్ చంద్రుని ఉపరితలంపై ప్రయాణించి నమూనాను సేకరించి చంద్రుని భూ భౌగోళిక రసాయన కూర్పును విశ్లేషించగలిగింది. 2023 ఆగస్టు 23న ప్రయోగించిన చంద్రయాన్ ల్యాండర్ కొన్ని కీలకమైన చిత్రాలను సేకరించి పంపించింది.

? చంద్రయాన్-3 చంద్రుని చుట్టూ ఎన్ని రోజులు పరిభ్రమించింది.

● 11 రోజుల పాటు చంద్రుని ఉపరితలంపై తిరుగుతూ నేరుగా 100 మీటర్లు ప్రయాణించింది. దీనివల్ల చంద్రుడిపై సమాచారం చాలా అందించింది. ఇప్పటికీ చంద్రుడిపై రోవర్ అలాగే ఉంది. ఆ తరువాత చంద్రయాన్ భూమి చుట్టూ తిరగడం ప్రారంభించింది. ఇంత వరకు ఏ దేశం చేయని ప్రయోగం చేయగలిగాం. ఇదొక గర్వకారణం.

? చంద్రయాన్-3 ప్రస్తుత పరిస్థితి.

● మూడునెలలు చంద్రుని చుట్టూ తిరిగింది. ల్యాండర్, రోవర్ అక్కడే ఉండిపోయింది. ప్రస్తుతం భూమి చుట్టూ ప్రొపల్షన్ మాడ్యూల్ పరిభ్రమిస్తోంది. అదే చంద్రయాన్-3 ప్రత్యేకత.

? ఇస్రో ప్రయోగాలు నాసాతో కలిసి చేసే ఆలోచన ఉందా.

● ఇస్రో సంస్థ దీనిపై ఆలోచన చేసింది. అయితే ఇంకా కార్యరూపం దాల్చలేదు.

? చంద్రయాన్-4 ప్రయోగం చేయాలనుకుంటున్నారా.

● ఇస్రో ప్రయోగాలు ఆగవు. చంద్రయాన్-1 నుంచి చంద్రయాన్-3 వరకు అంచెలంచెలుగా సరికొత్త ఆలోచనలతో ముందుకు వెళ్లాం.. అదేవిధంగా చంద్రయాన్-4 కోసం ఇప్పుడిప్పుడే డైరెక్టర్ ఆలోచిస్తున్నారు. అయితే ఈ ప్రయోగాలు రూ.కోట్ల వ్యయంతో కూడుకున్నవి.

? నేటి యువ సైంటిస్టులకు మీరిచ్చే సలహాలు, సూచనలు.

● కొత్త పరిశోధనల కోసం నిరంతర అధ్యయనం అవసరం. పరిశోధనలు కొత్త ఆలోచనలు కార్యరూపం దాల్చేందుకు దోహదపడతాయి. ఏదైనా ఒక ప్రయోగం చేసిన వెంటనే ఫలితం కనబడక పోతే నిరుత్సాహపడకుండా ముందుకు సాగితే తప్పనిసరిగా విజయాలు సాధిస్తాం. ఇందుకు యువ సైంటిస్టులు గ్లోబల్ అవేర్‌నెస్ కలిగి ఉండాలి. తోటి సైంటిస్టులతో చర్చిస్తూ భావాలు పంచుకుంటూ ముందుకు సాగాలి.

? స్థానిక విద్యార్థులకు మీరు అందించే సేవలు.

● వృత్తి రీత్యా కొంచెం బిజీగా ఉంటాను. సమయం దొరికితే మచిలీపట్నంలోని విద్యాసంస్థల్లోని విద్యార్థులకు ఇస్రోపై, ఆధునిక శాస్త్ర సంకేతిక పరిజ్ఞానంపై అప్పుడప్పుడు వచ్చి అవగాహన కల్పిస్తాను. నావంతుగా కొంత చైతన్యం కలిగిస్తాను. చదువుకున్న పాఠశాలలను, చదువు చెప్పిన గురువులను మరచిపోను.



శిశువును మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులకు అప్పగిస్తున్న ఏసీపీ లతాకుమారి

మరో శిశువును సంరక్షించిన పోలీసులు

విజయవాడ, మార్చి 2 (ఆంధ్రజ్యోతి) : విజయవాడలో మహిళా గ్యాంగ్ విక్రయించిన మరో ఉత్తరాది శిశువును పోలీసులు సంరక్షించారు. సితార సెంటర్‌కు చెందిన బలగం సరోజని ఉత్తరాది నుంచి మొత్తం ఏడుగురు శిశువులను తీసుకొచ్చిన విషయం తెలిసిందే. వారిలో ముగ్గురు శిశువులను విక్రయించడానికి సిద్ధంగా ఉండగా పోలీసులు పట్టుకున్నారు. మిగిలిన నలుగురు శిశువులను సరోజని విక్రయించడంతో వారి ఆచూకీ తెలుసుకునే పనిలో ప్రత్యేక బృందాలు ఉన్నాయి. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం సమీపాన ఉన్న సీతానగరం నుంచి ఒక శిశువును పోలీసులు సంరక్షించారు. కొనుగోలు చేసిన దంపతుల నుంచి శిశువును స్వాధీనం చేసుకుని మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులకు అప్పగించారు. మరో ముగ్గురు శిశువులను గుర్తించాల్సి ఉంది.

మహిళ మెడలో గొలుసు చోరీ



బాధితురాలు విజయ



సీసీ ఫుటేజ్‌లో ఆగంతకుడు

జగ్గయ్యపేట, మార్చి 2 (ఆంధ్రజ్యోతి) : బైక్‌పై వచ్చిన యువకుడు నడిచి వెళ్తున్న మహిళ మెడలో ఉన్న నల్లపూసల గొలుసును తెంపుకుని పరారైన సంఘటన పట్టణంలో పుట్టబజార్‌లో ఆదివారం మధ్యాహ్నం జరిగింది. ఖమ్మం నుంచి జగ్గయ్యపేట పుట్టబజార్‌లో ఉంటున్న మేనకోడలును చూసేందుకు రాందేవు విజయ (55) వచ్చింది. కోదాడ రోడ్డులో ఆటో దిగి పుట్టబజార్‌లోకి వెళ్తుండగా ఎదురుగా బైక్‌పై వచ్చిన యువకుడు ఆమె మెడలో ఉన్న నల్లపూసల గొలుసును తెంపుకుని పరారయ్యాడు. గొలుసు విలువ రూ.2.లక్షలు పైనే ఉంటుందని ఆమె పేర్కొంది. అదే బజార్‌లో గత వారం రోజులుగా బైక్‌పై ఓ ఆగంతకుడు తరచు తిరుగుతున్నాడని స్థానికులు చెబుతున్నారు. సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా జగ్గయ్యపేట ఎస్ఐ జి.రాజు దర్యాప్తు చేస్తున్నారు.



ఇంద్రకీలాద్రిపై భక్తుల రద్దీ

ఇంద్రకీలాద్రి, మార్చి 2 (ఆంధ్రజ్యోతి) : ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మ దర్శనానికి ఆదివారం పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. పలువురు అమ్మవారికి తలనీలాలు సమర్పించుకుని, కృష్ణా నదిలో పవిత్ర స్నానాలు చేసి కొండపైకి చేరుకున్నారు. క్యూలలో కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. కొంతమంది భక్తులు పొంగళ్లు సమర్పించారు. కాగా, వివిధ ఆర్జిత సేవల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఆలయ అధికారులు, సిబ్బంది క్యూలైన్లలో భక్తులను క్రమబద్ధీకరించారు. తాగునీరు, ఉచిత ప్రసాదం, అన్నప్రసాదం సత్వరం అందేలా దేవస్థానం అధికారులు చర్యలు తీసుకున్నారు. ఆదివారం సందర్భంగా దేవస్థానం అర్చకులు, వేదపండితులు సూర్యోపాసన సేవ నిర్వహించారు. సమస్త జనుల ఆయురారోగ్యాలను కోరుతూ సంకల్పం చెప్పి అరుణ పారాయణ, తదితర సేవలను నిర్వహించారు. సూర్యనారాయణ మూర్తి చిత్రపటానికి శోడశోపచార పూజలు నిర్వహించి, అర్చనాది కార్యక్రమాలను పూర్తి చేసి మంత్రపుష్పం, హారతి, ఆశీస్సులు అందజేశారు.



సూర్యోపాసన సేవ





» నిశ్చయ తాంబూలం..

కృష్ణాజిల్లా ఉయ్యూరు పట్టణంలో ఆదివారం జరిగిన టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వైవీబీ రాజేంద్రప్రసాద్ కుమార్తె స్నేహ, రాజేశ్ నిశ్చయ తాంబూలాల కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరై వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రితో పాటు మంత్రులు కొల్లురవీంద్ర, కొలుసుపార్థసారథి, ఎమ్మెల్యేలు కాగిత కృష్ణప్రసాద్, మండలి బుద్ధప్రసాద్, సుజనా చౌదరి, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ, మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, కొనకళ్ల బుల్లయ్య, గొట్టిపాటి రామకృష్ణప్రసాద్, మాజీ ఎమ్మెల్యే అన్నే విజయలక్ష్మి, ప్రముఖులు, పార్టీ నాయకులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. - **ఉయ్యూరు**

ముగ్గురూ.. ముగ్గురే!

(5వ పేజీ తరువాయి)

ఉండగా, ఆ గ్యాప్‌ను సరిచేసుకోవటంతో పాటు గతంలో జరిగిన వైసీపీ నాయకుల మైనింగ్ దోపిడీని దేవినేని గట్టిగా ప్రశ్నించారు. అనూహ్యంగా కిందటి ఎన్నికల్లో దేవినేనికి సీటు దక్కకపోవటం ఉమ్మడి జిల్లాను షాక్‌కు గురి చేసింది. ఉమ్మడి జిల్లా అధ్యక్ష బాధ్యతలను చూసిన దేవినేని ఉమాకు మైలవరం కాకపోయినా పెనమలూరు, గన్నవరం ఎక్కడైనా సీటు ఇవ్వాలన్న డిమాండ్ కూడా వచ్చింది. కానీ ఎక్కడా దక్కలేదు. అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఉమాకు సముచిత స్థానం లభిస్తుందని ఆయన అభిమానులు భావించారు. ఉమాకు ఎలాంటి క్రియాశీలక పదవి లభించకపోవటంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న దేవినేని అభిమానులు అసంతృప్తితో ఉన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడిగా పనిచేసిన వ్యక్తికి ఇచ్చే గౌరవం ఇదేనా అన్న విమర్శలు కూడా వస్తున్నాయి. పదవులు రాకపోయినా దేవినేని ఉమా పార్టీలు మారే రకం కాదు. పార్టీకి అంకితభావంతో పనిచేస్తున్నారు. దేవినేని సేవలను దృష్టిలో పెట్టుకుని ఎమ్మెల్సీ ఇస్తారేమోనని ఆయన అభిమానులు ఆశగా ఎదురుచూస్తున్నారు.

స్టార్ క్యాంపెయినర్‌గా పార్టీ విజయానికి రాధా కృషి

ఎన్టీఆర్ జిల్లాలోనే మరో ప్రధానమైన నాయకుడు వంగవీటి రాధాకృష్ణ. వైసీపీని వీడిన తర్వాత టీడీపీకి దగ్గరయ్యారు. వంగవీటి మోహనరంగా వారసుడిగా 2004లో రాజకీయాల్లోకి వచ్చారు. 2004లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలుపొందారు. 2009లో ప్రజారాజ్యం పార్టీ తరఫున పోటీ చేసి స్వల్ప ఓట్లతో ఓటమి చెందారు. ఆ తర్వాత 2014లో కూడా వైసీపీ తరఫున పోటీ చేసి ఓడిపోయారు. 2019 ఎన్నికల ముందు తన సీటు విషయంలో జగన్ మోసం చేయటంతో వైసీపీని వీడారు. ఆ ఎన్నికల్లో టీడీపీకి మద్దతుగా ప్రచారం చేశారు. అప్పటి నుంచి టీడీపీలోనే కొనసాగుతున్నారు. 2024 ఎన్నికల్లో కూటమికి రాధాకృష్ణ స్టార్ క్యాంపెయినర్‌గా మారారు. ఎందరో అభ్యర్థులకు ప్రచారం చేశారు. తెలుగుదేశం పార్టీ గెలుపులో కీలక పాత్ర పోషించారు. రాధాను ఎమ్మెల్సీ పదవి తప్పకుండా వరిస్తుందని ఆయన అభిమానులు ఎంతో ఆశగా ఉన్నారు.

ఇక కృష్ణాజిల్లా విషయానికి వస్తే ఎమ్మెల్సీ ఆశావహులు పెద్దగా లేరనే చెప్పాలి. ఇప్పటికే సీనియర్ నేతలకు చాలా వరకు నామినేటెడ్ పదవులు వరించాయి. పార్టీ తరఫున ఎమ్మెల్సీ హామీ ఇచ్చిన రావి వెంకటేశ్వరరావుకు ఇటీవలే రాష్ట్ర హౌసింగ్ బోర్డు చైర్మన్‌గా పదవి ఇచ్చారు. పెడన నియోజకవర్గంలో బూరగడ్డ వేదవ్యాస్‌కు సముచిత స్థానం కల్పిస్తామని పార్టీ అధినాయకత్వం అప్పట్లో చెప్పటం జరిగింది. ఎమ్మెల్సీ ఇస్తామన్న హామీ ఇవ్వలేదు. ఆయన అభిమానులు మాత్రం ఎమ్మెల్సీ వస్తుందని ఆశిస్తున్నారు. ఆయన కూడా ఆశావహుల జాబితాలో ఉన్నారు. ఇక పోతే కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల సరిహద్దుగా ఉన్న పెనమలూరు నియోజకవర్గానికి చెందిన గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్ పార్టీ త్రిముఖ పోరులో ఎప్పుడూ బలపడుతూ వస్తున్నారు. ఎమ్మెల్యేగా బోడె ప్రసాద్, ఎమ్మెల్సీగా వైవీబీ రాజేంద్ర ప్రసాద్ తన్నుకుపోతుండటంతో.. గొట్టిపాటి ఆశలు నెరవేరలేదు. న్యాయవాదిగా పార్టీ నాయకుల కేసులను వాదించటంతో పాటు, పలు జిల్లాలకు పరిశీలక బాధ్యతలు కూడా చూశారు. సౌమ్యుడు, విలువలతో కూడిన రాజకీయాలు కలిగిన గొట్టిపాటికి ఆశాభంగమే ఎదురవుతోంది. కొత్తవారికి ఎమ్మెల్సీ సీటును ఇవ్వాలనుకుంటే గొట్టిపాటి అర్హత కలిగిన వ్యక్తి అని ఆయన అభిమానులు ఆశలతో ఉన్నారు.

గిన్నిస్ రికార్డు లక్ష్యం.. మెప్మా ఆరాటం!

» పచ్చళ్లు, సబ్బులు కొనాలంటూ వాట్సాప్ సందేశాలు » డ్వాక్రా సభ్యులపై ఆర్పీల ఒత్తిడి

ఆంధ్రజ్యోతి - గుడివాడ : అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8 సందర్భంగా మెప్మా వినూత్న ఆలోచన చేసింది. గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్సులో స్థానం పొందేందుకు ఆన్‌లైన్‌లో డ్వాక్రా సంఘాలు తయారు చేసిన ఉత్పత్తులను పెట్టి అమ్మకాలకు తెరలేపారు. మెప్మా ఆర్పీలు డ్వాక్రా మహిళలపై ఒత్తిడి చేయసాగారు. డ్వాక్రా సంఘాల ఆర్థిక ఉన్నతికి రాష్ట్ర ప్రభుత్వం చిరువ్యాపారాలు, ఉత్పత్తుల తయారీకి సహకారం అందిస్తోంది. వారి ఉత్పత్తులను స్థానికంగా దుకాణాలు, ప్రదర్శనల్లో ఉంచి విక్రయాలు ప్రారంభించారు. డ్వాక్రా సంఘాల ఉత్పత్తుల ఆన్‌లైన్ విక్రయాలకు ఇటీవల మెప్మా ఆలోచన చేసింది. దీనికోసం ప్రత్యేకంగా యాప్‌ను తయారుచేసి డ్వాక్రా సభ్యులతో డౌన్‌లోడ్ చేయించారు. మార్చి 8వ తేదీ అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా డ్వాక్రా ఉత్పత్తుల అమ్మకాల్లో గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్సులోకి ఎక్కాలని మెప్మా అధికారులు ఆలోచన చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో రంగంలోకి దిగిన ఆర్పీలు స్వయం సహాయక సంఘాలకు వాట్సాప్ సందేశాలను పంపుతున్నారు. డ్వాక్రా సంఘాల పచ్చళ్లు, సబ్బులను కొనాలంటూ ఒత్తిడి ప్రారంభించారు. ఒక్కో సభ్యురాలు తప్పనిసరిగా ఐదు పచ్చడి సీసాలు, రెండు సబ్బులను కొనాలని ఆర్పీలు ఒత్తిడి చేస్తున్నట్టు ఆరోపణలున్నాయి. పొదుపు ఖాతాలో నగదుతో పచ్చళ్లు, సబ్బులు కొనాలని.. లేనిపక్షంలో తామే పచ్చళ్లను ఇంటికి పంపుతామని హెచ్చరికలు జారీ చేస్తుండటంతో డ్వాక్రా మహిళలు బెంబేలెత్తిపోతున్నారు.

ఒత్తిడి లేదు.. ఇష్టమైతేనే కొనండి

అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం డ్వాక్రా ఉత్పత్తుల అమ్మకాల్లో గిన్నిస్ రికార్డు సాధించాలనే లక్ష్యం పెట్టుకుంది. డ్వాక్రా సంఘాలు తయారుచేసిన వస్తువులను కొనుగోలు చేయాలని కోరినట్టు మెప్మా సిటీమిషన్ మేనేజర్ బసవేశ్వరరావు తెలిపారు. బయట ధర కంటే తక్కువకే ఉత్పత్తులు లభిస్తున్నాయని, వారిని ప్రోత్సహించడం కోసమే కొనుగోలు చేయాలని కోరినట్టు తెలిపారు. ఇష్టం ఉన్నవారే కొనుగోలు చేయాలని, ఎటువంటి ఒత్తిడి లేదని ఆయన స్పష్టం చేశారు.

సమస్యలపై సీపీఎం ప్రజా చైతన్య యాత్రలు

» 8 నుంచి 17వ తేదీ వరకు యాత్రలు

» 22 నుంచి మహాజర్లు, ధర్నాలు



మీడియాతో మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

గవర్నర్‌పేట, మార్చి 2 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈనెల 8 నుంచి 17వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజా చైతన్య యాత్రలు నిర్వహిస్తామని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు తెలిపారు. నగరంలోని బందరు రోడ్డులో ఉన్న సీపీఎం రాష్ట్ర కార్యాలయంలో రెండు రోజుల పాటు జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలను ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వై.వెంకటేశ్వరరావు, సీహెచ్ బాబూరావు ఆదివారం బాలోత్సవ్ భవన్‌లో మీడియాకు వివరించారు. సమస్యలపై ఈనెల 8 నుంచి 17 వరకు ప్రజా చైతన్య యాత్రలు నిర్వహించి, యాత్రల్లో గుర్తించిన సమస్యల పరిష్కారం కోరుతూ 22 నుంచి 28వ తేదీ వరకు ప్రభుత్వ కార్యాలయాల వద్ద మహాజర్లు, ధర్నాలు చేపడతామని తెలిపారు. అప్పటికీ సమస్యలు పరిష్కారం కాకుంటే ఏప్రిల్, మే నెలల్లో పోరాట రూపకల్పన చేస్తామని వెల్లడించారు. ప్రజా సమస్యల అధ్యయనం కోసం రాష్ట్ర, జిల్లాస్థాయి నాయకత్వాలు రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తాయని తెలిపారు. రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కె.ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులను ఆదుకునేందుకు ధరల స్థిరీకరణ నిధికి నిధులు కేటాయించాల్సిన ప్రభుత్వం రూ.300 కోట్లు ఇచ్చి చేతులు దులుపుకొందన్నారు. సాగునీటి ప్రాజెక్టులకూ నిధులు ఇవ్వలేదని మండిపడ్డారు.

కనీస వేతనం రూ.30 వేలు చెల్లించాలి

» డీబీఎఫ్ ప్రధాన కార్యదర్శి భాగ్యారావు

గాంధీనగర్, మార్చి 2 (ఆంధ్రజ్యోతి) :రాష్ట్రంలోని ప్రభుత్వ గ్రామీణ నీటి సరఫరాశాఖలో పనిచేస్తున్న కార్మికులకు రూ.30 వేల కనీస వేతనం చెల్లించాలని దళిత బహుజన ఫ్రంట్ (డీబీఎఫ్) జాతీయ ప్రధాన కార్యదర్శి మేళం భాగ్యారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ గ్రామీణ నీటి సరఫరా శాఖ కార్మికుల యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న భాగ్యారావు మాట్లాడుతూ ఈ శాఖలోని కార్మికులు కాంట్రాక్టర్ల వ్యవస్థలో తక్కువ వేతనాలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. వీరికి పీఎఫ్, ఈఎస్ఐ సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. యూనియన్‌కు గుర్తింపునివ్వాలన్నారు. ప్రభుత్వమే జీతాలు చెల్లించాలని, కాంట్రాక్టర్ల ద్వారా జీతాలు చెల్లించే విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చమల్లమూడి ప్రసాద్‌బాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో యూనియన్ న్యాయ సలహాదారు సాతులూరి రామాంజనేయులు, గురుకుల విద్యాలయాల ఉపాధ్యాయ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కనుపూరు పద్మ, యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు రాయల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు దీయా చినకొండయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.లీలాచలం, ఎం.మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.



పాఠశాల ఆవరణలో సిమెంటు పని చేస్తున్న విద్యార్థులు

బడికోసం బాలల శ్రమదానం!

» తల్లిదండ్రులు, స్థానికుల ఆగ్రహం.. ఉన్నతాధికారులకు ఫిర్యాదు

ఉంగుటూరు : క్లీన్ అండ్ గ్రీన్ ప్రోగ్రాం కింద నాలుగో శనివారం పాఠశాల పరిసరాలను శుభ్రపరచడం తెలిసిందే.. దీనికి భిన్నంగా మండలపరిధిలోని పెద అవుటపల్లి జడ్పీహైస్కూల్‌లో గురువులే విద్యార్థులతో తాపీ పనులు చేయించడంపై తల్లిదండ్రులు, స్థానికులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. హైస్కూల్ గేటుకు రోడ్డుకు మధ్య 9వ తరగతి చదువుతున్న నలుగురు విద్యార్థులు శనివారం గచ్చుపని చేశారు. హెచ్ఎం. శేషుకుమారి, పీడీ రాంబాబు వద్దని వారించినా మధ్యాహ్నసమయంలో విద్యార్థులు గేటువద్ద కాంక్రీట్ పనులు పూర్తిచేశారు. అది చూసిన గ్రామస్థులు హెచ్ఎం, పీడీల వైఖరిపై విద్యాశాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. సత్వరమే స్పందించిన గుడివాడ ఇన్‌చార్జి డీవైఈవో కొండా రవికుమార్ పాఠశాల హెచ్ఎం శేషుకుమారిని దీనిపై వివరణ కోరారు.

» ప్రజలతో మమేకమై..



మంత్రి కొల్లు రవీంద్ర ఆదివారం ఉదయం బెల్లంకొట్ల వీధిలో స్థానిక ప్రజలతో మమేకమయ్యారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోడ్డు పక్కన దోసెలు తిన్నారు. - **మచిలీపట్నం టౌన్**

మరణం తర్వాత జీవించి ఉండేందుకు

అవయవదానం మంచి మార్గం

» క్యాపిటల్ ఆసుపత్రి ఎండీ డాక్టర్ మన్నె హరీష్



బచ్చు ప్రదీప్ (ఫైల్)

వన్‌టౌన్, మార్చి 2 (ఆంధ్రజ్యోతి) : మనిషి మరణం తరువాత కూడా జీవించి ఉండేందుకు అవయవదానం ఒక మంచి మార్గమని క్యాపిటల్ హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మన్నె హరీష్ అన్నారు. ఫిబ్రవరి 21న కృష్ణాజిల్లా అవనిగడ్డకు చెందిన బచ్చు ప్రదీప్ (32) మెదడులో తీవ్ర రక్తస్రావం జరగడంతో స్పృహ కోల్పోయారు. అతడి ప్రాణం కాపాడేందుకు పోరంకిలోని క్యాపిటల్ ఆసుపత్రి వైద్యులు ఎంతగానో శ్రమించి శస్త్ర చికిత్స చేసినప్పటికీ ఫలితం దక్కలేదు. ఈ క్రమంలో శనివారం బచ్చు ప్రదీప్‌కి బ్రెయిన్ డెడ్ అయినట్లు వైద్యులు నిర్ధారించారు. ప్రదీప్ తన మరణానంతరం అవయవాలను వేరొకరికి దానం చేయాలనే సంకల్పం కలిగి ఉండటంతో అదే విషయాన్ని మృతుడి బంధువులు వైద్యులకు తెలిపారు. వారి సూచన మేరకు జీవన్‌దాన్ స్వచ్ఛంద సేవా సంస్థ ఏపీ ప్రతినిధులను సంప్రదించి శరీరంలోని పలు అవయవాలను ఆదివారం సేకరించి వివిధ ఆసుపత్రులకు గ్రీన్ ఛానల్ ద్వారా తరలించారు. ఈ సందర్భంగా క్యాపిటల్ హాస్పటల్ ఎండీ డాక్టర్ మన్నె హరీష్ మాట్లాడుతూ, ఇటువంటి గొప్ప సంకల్పం కలిగిన వ్యక్తులు ఉండటం వల్లనే జీవశ్చవాల్లా జీవిస్తున్న కొందరికి పునర్జన్మ లభిస్తుందని చెప్పారు. జీవన్‌దాన్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆంధ్రప్రదేశ్ విభాగం చైర్మన్ డాక్టర్ డి.ఎస్.ఎల్.వి.నరసింహం, జీవన్‌దాన్ సంస్థ ప్రధాన వైద్యులు కె.రాంబాబు మృతుని కుటుంబసభ్యులు, బంధువులను అభినందించారు.

వివాహేతర సంబంధానికి నిండు ప్రాణం బలి

ఆటోనగర్, మార్చి 2 (ఆంధ్రజ్యోతి) : వివాహేతర సంబంధం ఓ నిండు ప్రాణాన్ని బలితీసుకోగా, ముగ్గురు పిల్లలకు తల్లిని దూరం చేసింది. విజయవాడ రూరల్ మండలం నిడమానూరుకు చెందిన పి.కావ్య(23) రేపల్లికి చెందిన ప్రకాష్‌రావును ఆరేళ్ల క్రితం వివాహం చేసుకుంది. వారికి ముగ్గురు పిల్లలు. భర్త వంట పనులు చేసేవాడు. కావ్య నిడమానూరులోని ఓ ఆసుపత్రిలో పనిచేసేది. అ సమయంలో నిడమానూరుకు చెందిన లాం వాసు అనే వ్యక్తితో పరిచయం ఏర్పడి అది వివాహేతర సంబంధానికి దారితీసింది. భర్తకు విషయం తెలియడంతో కావ్యను ఉద్యోగం మాన్పించాడు. ఐదు నెలల క్రితం కావ్య రెండవ, మూడవ కుమార్తెలతో కలిసి లాంవాసుతో వెళ్లిపోయింది. భర్త పోలీసులకు ఫిర్యాదు చేయగా వారిని వెతికి తీసుకొచ్చారు. అప్పటి నుంచి కావ్య లాం వాసును దూరం పెట్టింది. దీన్ని భరించలేని లాం వాసు చంపేస్తానని బెదిరిస్తు.. శనివారం అర్ధరాత్రి భర్త ఇంట్లోలేని సమయంలో కావ్యతో గొడవ పడ్డాడు. ఆమె మెడకు చున్నీతో ఉరి బిగించి హత్య చేశాడు. పక్క గదిలో ఉన్న కావ్య తాతయ్య కేకలు వేయడంతో అక్కడి నుంచి పరారయ్యాడు. భర్త ప్రకాష్‌రావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు సీఐ వి.పవన్ కిషోర్ తెలిపారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

త్వరలో రవితేజతో సినిమా తీస్తాం

» సినీ రచయిత ప్రసన్నకుమార్



మచిలీపట్నం టౌన్, మార్చి 2 (ఆంధ్రజ్యోతి) : త్వరలో రవితేజతో తీసే సినిమాకు స్క్రిప్టు ఇస్తున్నానని ప్రముఖ సినీరచయిత ప్రసన్నకుమార్ పేర్కొన్నారు. ఆదివారం రాత్రి రేవతీ సెంటర్‌లో మజాకా సినిమాను చూసేందుకు వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడారు. చిలకలపూడికి చెందిన తాను అంచెలంచెలుగా ఎదిగేందుకు ఎందరో కళాకారులు, రచయితలు సహకరించారన్నారు.

డీవైఈవో అభ్యర్థులకు టెన్త్ విధులు మినహాయింపు

అమరావతి, మార్చి 2 (ఆంధ్రజ్యోతి): డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ మెయిన్స్ పరీక్షలకు ఎంపికైన టీచర్లకు టెన్త్ పరీక్షల విధుల నుంచి మినహాయింపు ఇవ్వాలని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ వి.విజయరామరాజు ఆదేశాలు జారీచేశారు. అలాగే డీవైఈవో పరీక్షలు జరిగిన మార్చి 26, 27 తేదీల్లో సెలవు తీసుకునేందుకు అనుమతివ్వాలన్నారు. ఈనెల 17 నుంచి 31 వరకు టెన్త్ పబ్లిక్ పరీక్షలు జరగనున్నాయి. కాగా డిపార్ట్‌మెంటల్ పరీక్షల తరహాలో డీవైఈవో పరీక్షలకు హాజరయ్యే వారికి ఓడీ సౌకర్యం కల్పించాలని ఏపీటీఎఫ్-అమరావతి అధ్యక్షుడు సీవీ ప్రసాద్ కోరారు.

అతిపెద్దగా..

(5వ పేజీ తరువాయి)

సూచించింది. ఈ కొత్త రహదారి విజయవాడ పశ్చిమబైపాస్-ఎన్‌హెచ్-16ని నందివెలుగు వద్ద అవుటర్‌రింగురోడ్డుతో అనుసంధానం చేస్తుంది. ఈ రహదారితో విజయవాడ తూర్పు బైపాస్ రహదారి అవసరం ఉండదని ఎన్‌హెచ్ఏఐ తేల్చిచెప్పింది. చినకాకాని వద్ద ఎన్‌హెచ్-16తో పశ్చిమ బైపాస్ కలిసే ప్రాంతంలో ఫ్లవర్‌లీఫ్ ఇంటర్‌ఛేంజ్‌ను సరికొత్తగా నిర్మిస్తారు. ఇక్కడ నుంచి మొదలయ్యే అనుసంధాన రహదారి నంబూరుకు ఉత్తరంగా పెనుమూలి, మంచికలపూడి, కంతంరాజు కొండూరు, దుగ్గిరాల, చింతలపూడికి ఆవలివైపుగా వెళ్లి నందివెలుగు వద్ద ఓఆర్ఆర్‌తో కలుస్తుంది. ఈ రహదారితో పాటు మంగళగిరి-తెనాలి-నారా కోడూరు రూటులో ప్రస్తుతం ఉన్న డబుల్‌లేన్ రోడ్డును నాలుగులేన్ల రహదారిగా అభివృద్ధి చేయబోతున్నట్టు మంత్రి నారా లోకేశ్ ప్రకటించారు. ఇక రెండో లింకురోడ్డు విషయానికొస్తే.. బుడంపాడు వద్ద గుంటూరు హైవే జంక్షన్ నుంచి నారాకోడూరు వరకు సుమారు ఆరున్నర కిలోమీటర్ల పొడవున ఆరులేన్ల రహదారిగా అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. నారాకోడూరు వద్ద ఓఆర్ఆర్‌తో లింకు చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. దీనికి సంబంధించి మూడు అలైన్‌మెంట్లను పరిశీలిస్తున్నారు.

ల్యాంకో లైసెన్స్ ఓ మిస్టరీ!

(5వ పేజీ తరువాయి)

భాగాన్ని మయన్మార్‌కు చెందిన సంస్థ కొనుగోలు చేసింది. మూడో భాగంలో ల్యాంకో పవర్ లైన్ కూడా ఉంది. మయన్మార్ సంస్థ పూర్తి స్థాయిలో డబ్బులు చెల్లించకపోవటంతో పూర్తిగా ఇంకా దాని పరం కాలేదు. కానీ మయన్మార్ సంస్థ, రాధా సంస్థల అంతర్గత ఒప్పందం కారణంగా ఈ లైన్‌కు ఏర్పడిన విద్యుత్ అంతరాయానికి ప్రతిగా ఎన్‌హెచ్ అధికారులు రాధా సంస్థకు రూ.14 కోట్లు చెల్లించారు. ఎన్‌హెచ్ పీడీకి ల్యాంకో లిక్విడేటర్ రాసిన లేఖలో ల్యాంకో పవర్ లైన్‌ను తాము మయన్మార్ కంపెనీకి విక్రయించామని ఆ సంస్థ ఇంకా డబ్బులు చెల్లించాల్సి ఉందని, దీనిపై కూడా ఎన్‌సీఎల్‌టీలో వివాదం నడుస్తోందని, అందువల్ల రాధాకు, మయన్మార్ కంపెనీకి సంబంధం లేదని స్పష్టం చేశారు.

ఎన్‌హెచ్‌పై కోర్టుకెళ్లిన రైతులు

అసలు విద్యుదుత్పత్తే లేకుండా మూతపడిన సంస్థకు చెందిన లైన్‌కు విద్యుత్ అంతరాయం పేరుతో రూ.14 కోట్లు ఎలా చెల్లింపులు జరుపుతారని జక్కంపూడి, నైనవరం రైతులు ప్రశ్నలు లేవనెత్తారు. ఈ అంశాలన్నీ గందరగోళం, అయోమయ పరిస్థితులను కలిగిస్తున్నాయి. రైతులు వేసిన కేసులను విచారిస్తున్న హైకోర్టు ఈ సమస్యలన్నింటికీ మూలమైన కీలక కోణాన్ని గుర్తించింది. ల్యాంకో ట్రాన్స్‌మిషన్ పవర్‌లైన్స్‌కు లైసెన్స్ ఉందా లేదా అన్న అంశంపై దృష్టి సారించింది. ల్యాంకో లైసెన్స్ అంశంపై స్పష్టత కోరగా.. ఏ శాఖ కూడా లైసెన్స్ విషయం చెప్పటం లేదు. దీంతో కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ సెక్రటరీని తాజాగా వివరణ కోరింది.

బ్రాయిలర్ ధరలు

అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	115, 124, 135
చికెన్ విత్ స్కిన్	220
చికెన్ స్కిన్‌లెస్	230

నెక్ కోడిగుడ్డు ధర (100)
విజయవాడ జోన్ రైతు ధర రూ. 450

120 మందికి వైద్యపరీక్షలు

ఉయ్యూరు, మార్చి 2 (ఆంధ్రజ్యోతి) : ఉయ్యూరు వాకర్స్ అసోసియేషన్, హోప్ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం 120 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. అసోసియేషన్ జిల్లా వైద్య విజ్ఞాన చైర్మన్ సంగం తిరుమలరావు, డిప్యూటీ గవర్నర్ పొగిరి రాము, నెల్లి రాంబాబు, ఉయ్యూరు అసోసియేషన్ అధ్యక్షుడు కోడె సాంబశివరావు, సెక్రటరీ చంటిబాబు, గోకా శ్రీనివాసరావు, పీఆర్వో రాజు పాల్గొని సేవలందించగా హోప్ హాస్పిటల్ వైద్యులు శ్రీనివాసరెడ్డి, జ్యోతి, వైద్య సిబ్బంది వైద్యసేవలందించారు.



అడుగడుగునా గుంతలు!

- ఉయ్యూరు బస్టాండ్ నుంచి మంటాడ వరకు రోడ్డుపై ప్రయాణం నరకం
- గుంతల్లో పడి గాయపడుతున్న ద్విచక్ర వాహనచోదకులు
- గండిగుంట బైపాస్ నుంచి ఉయ్యూరు బస్టాండ్ వరకు మరమ్మతులు
- బస్టాండ్ నుంచి మంటాడ వరకు వదిలేసిన కాంట్రాక్టర్
- పట్టించుకోని అధికారులు
- ఇబ్బందిపడుతున్న వాహనదారులు



ఉయ్యూరు - మంటాడ మధ్య గుంతలమయంగా ఆర్ అండ్ బీ రోడ్డు

(ఉయ్యూరు - ఆంధ్రజ్యోతి)

ఉయ్యూరు - మంటాడ మధ్య ఆర్అండ్‌బీ రోడ్డు గుంతల మయంగా తయారవడంతో వాహనాలు నడిపేవారు గుంతల్లో పడిగాయాలపాలవుతున్నారు. బస్‌స్టాండ్ సెంటర్ నుంచి మంటా డ బైపాస్‌రోడ్డు వరకు పొడవునా పెద్ద, చిన్న గుంతలు ఏర్పడి వాహనాల రాకపోకలు, నడిచేవారికి సైతం ఇబ్బంది కలుగు తుంది. రాత్రివేళల్లో ద్విచక్ర వాహనాలపై వెళ్లేవారు గుంతల్లో పడి గాయాలపాలవుతున్నారు. ఉయ్యూరు నుంచి మంటాడ, పమిడిముక్కల మండలంలో పలు గ్రామాలకు వెళ్లేందుకు ఇదే ప్రధాన రోడ్డు కావడంతో అనునిత్యం ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనాలపై రాకపోకలు సాగిస్తుంటారు. పామర్రు, పమిడిముక్కల వైపునుంచి ఉయ్యూరు వైపు వచ్చే ఆర్టీసీ బస్సుల్లో సైతం ప్రయాణికులు సైతం గుంతలరోడ్డు వల్ల అసౌకర్యానికి గురవుతున్నారు. మంటాడ వైపునుంచి ఉయ్యూరు వచ్చేందుకు బయపడి 4 కిలోమీటర్లు దూరమైనప్పటికి ఆర్టీవో ఆఫీసు, హైవేమీదుగా కాటూరు రోడ్డు మీదుగా రావాలసిన పరిస్థితి నెలకొందని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. గండిగుంట బైపాస్ నుంచి ఉయ్యూరు బస్టాండ్ వరకు ఇటీవల రోడ్డు మరమ్మతులు చేసి అక్కడు నుంచి మంటాడ బైపాస్ వరకు వదిలివేశారు. బస్‌స్టాండ్ సెంటర్ నుంచి మంటాడ బైపాస్ వరకు గతప్రభుత్వ సమ యంలో రోడ్డు వేసేందుకు అనుమతి తెచ్చుకున్న కాంట్రాక్టర్ పనులు చేయలేదు. దీంతో ఆ టెండర్ రద్దు కాక పోవడంతో కొత్తగా టెండర్ పిలడం లేదని, కాంట్రాక్టర్ కూడా పనులు చేయక పోవడంతో డివిజన్ స్థాయి ఆర్‌అండ్‌బీ అధికారులు ఏమి చేయలే ని పరిస్థితి నెలకొని రెంటికి చెడ్డరేవడిలా తయారైంది. ఇప్ప టికైనా ఉన్నతాధికారులు దీనిపై దృష్టిసారించి రోడ్డు పనులు జరిగేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

రోడ్డుపై ప్రయాణం నరకం



బస్టాండ్ సెంటర్ నుంచి మంటాడ బైపాస్ వరకు ద్విచక్ర వాహనంపై వెళుతుంటే నరకం కన్పిస్తుంది. ద్విచక్ర వాహనం కూడా నడిపేందుకు వీలులేకుండా అడుగడుగునా గుంతల మయంగా ఉండటంతో వాహనాలు నడుపుతూ పడి గాయాల పాలవుతున్నారు. మంటాడ నుంచి ఉయ్యూరు ద్విచక్రవాహనంపై వెళ్లాలంటే భయపడి హైవే మీదుగా తిరిగిరావాలిసిన పరిస్థితి.

- వీరరాఘవులు, మంటాడ

అధికారుల దృష్టికి తీసుకెళ్లాం

బస్టాండ్ సెంటర్‌నుంచి మంటాడ బైపాస్ వరకు రోడ్డు పనులకు గత ప్రభుత్వంలో టెండరు పిలిచారు. కాంట్రాక్టర్ పనులు చేయలేదు, అదే కాంట్రాక్ట్ కొనసాగుతుండ టం వల్ల కొత్తగా కాంట్రాక్ట్ పిలవడంలేదు. కొత్తగా కాంట్రాక్ట్ పిలవాలి లేదా పాత కాంట్రాక్టరు పనులు చేయాలి ఈవిషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాము

- డి బలరాం, ఆర్ అండ్ బీ డీఈ

రోడ్డు ప్రమాదంలో బాలుడి మృతి

హనుమాన్‌జంక్షన్, మార్చి 2 (ఆంధ్రజ్యోతి) : స్థానిక గుడివాడ రోడ్డు ఆరుగొలను గ్రామం వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో బాలుడు దుర్మరణం చెందాడు. జంక్షన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏలూరు జిల్లా గుండుగొలనుకు చెందిన చిగురుపాటి నాగరాజు, అతని భార్య ఇందు, కుమారుడు నేహల్‌పాల్(9) ప్రతి ఆదివారం గుడివాడలోని ఓ చర్చికి వెళుతుంటారు. ఆదివారం ద్విచక్ర వాహనంపై ముగ్గురు గుడివాడ వెళుతుండగా ప్రమాదవశాత్తు ఆరుగొలను సమీపంలో ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్‌ను ఢీకొన్నారు. ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన బాలుడితో పాటు స్వల్ప గాయాలకు గురైన బాలుడి తల్లిదండ్రుల్ని 108లో గుడివాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆసుపత్రికి చేరేసరికి బాలుడు మృతి చెందాడు. ఎస్సై వి.సురేశ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రేషన్ బియ్యం సేకరించిన వ్యక్తిపై కేసు

హనుమాన్‌జంక్షన్,మార్చి 2(ఆంధ్రజ్యోతి): పేదల రేషన్ బియ్యంను సేకరించి అక్రమ రవాణా చేసేందుకు ప్రయత్నించిన వ్యక్తిపై జంక్షన్ పీఎస్‌లో కేసు నమోదు అయ్యింది. జంక్షన్ పరిధిలోని కొయ్యూరులో ఏలూరు జిల్లాకు చెందిన మలవల్లి రాంబాబు రేషన్ బియ్యం సేకరించి అక్రమ రవాణా చేసేందుకు శనివారం రాత్రి ప్రయత్నిస్తుండగా గ్రామస్తులు బాపులపాడు పీడీఎస్ డీటీ ప్రధాన్‌కు సమాచారం అందించారు. దీంతో డీటీ ప్రధాన్, ఆర్ఐ సుబ్రహ్మణ్యం దాడి చేసి అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి 33 బస్తాలు బియ్యంను స్వాధీనం చేసుకొని గ్రామంలోని రేషన్ డీలర్ వద్ద భద్రపరిచారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న హిల్ ప్యారడైజ్ స్పోర్ట్స్ ఇన్‌చార్జి కిషోర్

క్రీడా స్ఫూర్తితో రాణించాలి

గన్నవరం, మార్చి 2 (ఆంధ్రజ్యోతి) : క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో రాణించాలని హిల్ ప్యారడైజ్ స్పోర్ట్స్ ఇన్‌చార్జి కిషోర్ అన్నారు. మండలంలోని కేసరపల్లి వెటర్నరీ కళాశాలలో హిల్ ప్యారడైజ్, హెచ్‌సీఎల్ సంయుక్త ఆధ్వర్యంలో గత రెండు రోజుల నుంచి జరుగుతున్న ఉమ్మడి కృష్ణాజిల్లా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు క్రీడాపోటీలు ఆదివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లోని క్రీడాప్రతిభను వెలికితీసేందుకు పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థులకు శారీరక సామర్థ్యాని మెరుగుపరచడానికి, చురుకైన వ్యాయామంలో భాగస్వామ్యం కావడానికి, సామాజిక న్యాయానికి సంబంధించిన స్పోర్ట్స్ పరంగా నూతన అవకాశాలు అందించటంలో ముఖ్యపాత్ర పోషిస్తున్నట్లు తెలిపారు. సూరంపల్లి జడ్పీహైస్కూల్ విద్యార్థులు కబడ్డీలో రన్నర్స్, లాంగ్ జంప్, క్యారమ్స్‌లో విన్నర్స్, జావలింగ్, 100 మీటర్ల పరుగు పందెంలో బ్రౌంజ్ మెడల్స్ వచ్చినట్లు పీడీ శాంతి కిరణ్ తెలిపారు. అలాగే స్థానిక బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు సౌత్‌జోన్ క్రీడలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం డి.ఝాన్సీరాణి, తెలిపారు. పీడీలు గీత, కృష్ణ ప్రియ తదితరులు పాల్గొన్నారు.



బచ్చుల అర్జునుడు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న యార్లగడ్డ సతీష్, టీడీపీ నాయకులు

క్రమశిక్షణకు మారుపేరు బచ్చుల అర్జునుడు

ఎమ్మెల్యే సోదరుడు యార్లగడ్డ సతీష్

గన్నవరం, మార్చి 2 (ఆంధ్రజ్యోతి) : క్రమశిక్షణకు మారుపేరుగా బచ్చుల అర్జునుడు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సోదరుడు యార్లగడ్డ సతీష్ అన్నారు. అందుకే టీడీపీ అధినేత సీఎం చంద్రబాబు నాయుడు జాతీయ క్రమశిక్షణ సంఘం చైర్మన్ బాధ్యతలు అప్పగించారని తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు వర్ధంతిని ఆదివారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. అర్జునుడు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ సతీష్ మాట్లాడుతూ, టీడీపీ ఆవిర్భావం నుంచి పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించారని పేర్కొన్నారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు, నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని తెలిపారు. సామాన్య కార్యకర్తగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించి మచిలీపట్నం మునిసిపల్ చైర్మన్‌గా, ఉమ్మడి కృష్ణాజిల్లాల టీడీపీ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి బాధ్యతలు నిర్వహించి పార్టీకి విశేషసేవలు అందించారని తెలిపారు. గన్నవరం నియోజకవర్గ ఇన్‌చార్జిగా సమర్థవంతంగా చేసి అన్ని గ్రామాల్లో పార్టీని బలోపేతం చేశారని తెలిపారు. ఆయన లోటు పార్టీకి తీరదని పేర్కొన్నారు. టీడీపీ టౌన్ అధ్యక్షులు జాస్తి శ్రీధర్, ఎంపీటీసీ సభ్యుడు మద్దినేని వెంకటేశ్వరరావు, దేవినేని సులోచనరాణి, బుస్సే నాగ ప్రసాద్, ఆళ్ల దమయంతి, సరితాదేవి, తంగిరాల శ్రీనివాసరావు, ఎం.నాగబాబు, రఫీ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపంపిణీలో ఎండీయూ వ్యవస్థను రద్దు చేయాలి

సీఎం చంద్రబాబుకు రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమం సంఘం అధ్యక్షుడు కాగిత కొండ వినతి

ఉయ్యూరు, మార్చి 2 (ఆంధ్రజ్యోతి) : ప్రజా పంపిణీ వ్యవస్థలో ప్రభుత్వానికి భారమైన ఎండీయూ వ్యవస్థను రద్దుచేసి తిరిగి రేషన్ డీలర్ల ద్వారా కార్డుదారులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసే అవకాశం కల్పించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమం సంఘం అధ్యక్షుడు కాగిత కొండ ముఖ్యమంత్రిని కోరారు. ఉయ్యూరులో ఆది వారం టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వైవీబీ రాజేంద్ర ప్రసాద్ కుమార్తె నిశ్చయ తాంబూలాల కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రిని కలసి వినతిపత్రం, సంఘం డైరీని కొండ అంద జేశారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ఆహారభద్రత చట్టంలో రేషన్ డీలర్లు, కార్డుదారులు మాత్రమే ఉన్నారని గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఎండీయూ వ్యవస్థ ప్రభుత్వానికి భారంగా త యారైందని, 2014- 2019 సంత్సరాల మధ్య కాలంలో రేషన్ డీలర్ల ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని కంది పప్పుకు అప్పు సౌకర్యం కల్పించారని ప్రస్తుతం కూడా అప్పు సౌకర్యం పునరుద్ధరించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.



సీఎం చంద్రబాబుకు వినతిపత్రం అందజేస్తున్న రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు కొండ

బాలికల సర్వతోముఖాభివృద్ధేలక్ష్యం

ఉంగుటూరు, మార్చి 2 (ఆంధ్రజ్యోతి) : విద్యతోపాటు 64 కళలలో సమగ్రశిక్షణ అందించడం ద్వారా బాలికల సర్వతోముఖాభివృద్ధికి నివేదిత గురుకులం పాటుపడటం అభినందనీయమని ఆర్ఎస్ఎస్ అఖిల భారత కార్యకారిణి సదస్సులు ఆదరణీయ భాగయ్య అన్నారు. ఉంగుటూరు శ్రీజయరామా విజ్ఞానవిహార హైస్కూల్ ప్రాంగణంలోని నివేదిత బాలికల గురుకులం ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చతుశ్శష్టి కళలలో బాలికలు ప్రదర్శించిన పలు విన్యాసాలు, యోగాసనాల ప్రక్రియలు అందరినీ ఆకట్టుకున్నాయి. శ్రీవిజ్ఞానవిహార (విజయవాడ) అధ్యక్షులు బీవీ ఎస్‌టీ సాయి, జాతీయ మానవ హక్కుల కమిషన్ గౌరవ సభ్యులు విజయభారతి, రామకృష్ణ శారదా మిషన్ పరివ్రాజకులు బోధనమయ ప్రాణ, త్యాగనిష్ఠప్రాణ, శ్రీజయరామా విజ్ఞానవిహార పాఠశాల హెచ్‌ఎం సావిత్రి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దాసరి వెంకటబాలవర్ధనరావు, టీడీపీ సీనియర్ నాయకులు ఈడ్పుగంటి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినులు ప్రదర్శిస్తున్న విన్యాసాలు

హెల్మెట్ తప్పనిసరి

గుడివాడ రూరల్, మార్చి 2 (ఆంధ్రజ్యోతి): ద్విచక్ర వాహనాలు నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఎస్సై చంటిబా బు సూచించారు. ఆదివారం వలివర్తిపాడు బైపాస్ రోడ్డులో వాహనదారులను ఆపి నూతన మోటారు వాహనాల చట్టంపై ఆయన అవగాహన కల్పించారు. కార్లు నడిపే వారు సీటుబెల్టు ధరించాలని, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ పత్రాలు దగ్గర ఉంచుకోవాలని సూచించారు. ధ్రువీకరణ పత్రాలు లేనివారిపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.



వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై

నాటుసారా రహిత జిల్లా చేస్తాం : భార్గవ

మచిలీపట్నం టౌన్, మార్చి 2 (ఆంధ్రజ్యోతి) : కృష్ణాను నాటుసారా రహిత జిల్లా చేసేందుకు ప్రజలు సహకరించాలని అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ భార్గవ్ కోరారు. జిల్లా ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో అక్టోబరు నుంచి ఫిబ్రవరి వరకు బెల్టుషాపులపై జరిగిన దాడుల్లో 347 కేసులు నమోదు చేసి 354 మంది నిందితులను అరెస్టు చేసినట్లు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ భార్గవ్ తెలిపారు. 1134 లీటర్ల మద్యాన్ని, 79 లీటర్ల బీరు స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు. 119 నాటుసారా కేసుల్లో కేసుల్లో 62 మందిని అరెస్టు చేసి 452 లీటర్ల సారా, 25,700 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశామన్నారు. నాన్ నోటిఫై లిక్కర్‌కు చెందిన ఆరు కేసులను రిజిష్టర్ చేసి 133 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు.

నేటి నుంచి గంగానమ్మ జాతర



పామర్రు, మార్చి 2 (ఆంధ్రజ్యోతి): గంగానమ్మ వార్షిక జాతర సోమవారం నుంచి ప్రారంభమై ఈనెల తొమ్మిదో తేదీతో ముగుస్తుందని, అమ్మవారి గ్రామ సంచార యాత్రకు అన్ని ఏర్పాట్లు చేశామని ఉత్సవ కమిటీ ఆర్గనైజర్ బొమ్మారెడ్డి రామిరెడ్డి తెలిపారు. పోతురాజు గడెలో అమ్మవారి ఘటం గ్రామంలోని ప్రతి ఇంటికీ వచ్చి భక్తులు సమర్పించే చలి నేవైద్యాలు స్వీకరిస్తుందన్నారు. అమ్మవారు సంచారం చేసే వార్డుల్లో భక్తులు పసుపు, కుంకుమ, కొబ్బరికాయలు, వస్త్రాలతోపాటు వారపోసేందుకు జలబిందెలతో మొక్కులు చెల్లించుకునేందుకు సిద్ధంగా ఉండాలని రామిరెడ్డి సూచించారు. జాతర ప్రశాంతగా జరిగేందుకు కమిటీకి, పోలీసులకు గ్రామస్థులు సహకరించాలని కోరారు.



స్వామివారి దర్శనం కోసం బారులు తీరిన భక్తులు

మోపిదేవి ఆలయంలో భక్తుల రద్దీ

ఆదివారం ఒక్కరోజే రూ.8.70 లక్షల ఆదాయం

మోపిదేవి, మార్చి 2 (ఆంధ్రజ్యోతి) : మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయం ఆదివారం అధిక సంఖ్యలో విచ్చేసిన భక్తులతో కిటకిటలాడింది. భక్తులు స్వామివారి దర్శనానికి బారులు తీరారు. నాగపుట్టలో పాలుపోసి స్వామివారిని దర్శించుకుని విశేష పూజలు చేశారు. నాగవల్లి వృక్షం వద్ద ముడుపులు కట్టి మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఆదివారం స్వామివారికి ప్రత్యేకం కావటంతో ఒక్కరోజే రూ.8,70,612 వివిధ సేవా రుసుముల ద్వారా ఆదాయం వచ్చినట్లు ఈవో తెలియజేశారు.

మహిళా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

మచిలీపట్నం టౌన్, మార్చి 2 (ఆంధ్రజ్యోతి) : మహిళా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని జిల్లా ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పి. రాము డిమాండ్ చేశారు. మాచవరంలోని సంఘ కార్యాలయంలో జరిగిన జిల్లా స్థాయి సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి ప్రసంగించారు. మునిసిపాలిటీ, విద్యాశాఖ, సమగ్ర శిక్ష, వ్యవసాయ, పంచాయతీ రాజ్, ఆరోగ్యశాఖల్లోని మహి ళా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు. పీఆర్సీ ప్రకటించాలని, డీఏ బకాయిలను విడుదల చేయాలని కోరారు. కార్యదర్శి తోట వరప్రసాద్, కార్యవర్గ సభ్యులు జి. శ్రీనివాస్, రామారావు, సురేష్‌నాయక్, బాలాజీ, జగన్‌మోహనరావు, హుస్సేన్, మహిళా విభాగం అధ్యక్షురాలు శైలజ, కల్పన, రోజ్‌కుమారి పాల్గొన్నారు. రోజ్‌కుమారి, జగన్‌మోహనరావులను ఘనంగా సత్కరించారు.



మాట్లాడుతున్న జిల్లా ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పి. రాము

వైభవంగా సంపటాలమ్మ వార్షికోత్సవం

చల్లపల్లి, మార్చి 2 (ఆంధ్రజ్యోతి) : చల్లపల్లి గ్రామదేవత సంపటాలమ్మ 26వ వార్షికోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. వేదపండితులు ఘంటసాల శతానంద శాస్త్రి, ఆలయ పూ జారి చల్లపల్లి కోటేశ్వరరావు దంపతులు, అమ్మవారికి విశేష అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులు సమర్పించుకున్నారు. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. ఆలయ కమిటీ పెద్దలు యడ్ల మధుసూదనరావు, లంక కొండలు, రావులపల్లి వెంకటేశ్వరరావు, గొర్రెపాటి పిచ్చేశ్వరరావు, వేముల శేషగిరిరావు, విన్నకోట శంకర్, కొల్లిపర సాంబశివరావు, గోరిపర్తి మోహనరావులు ఆలయ మర్యాదలతో ఎమ్మెల్యే మండలిని సత్కరించారు. సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, వైస్ఎంపీపీ మోర్ల రాంబాబు, ఉపసర్పంచ్ ముమ్మనేని నాని పాల్గొన్నారు.

న్యాయమూర్తుల క్వార్టర్స్ ప్రారంభం

గుడివాడ, మార్చి 2(ఆంధ్రజ్యోతి): రైల్వేస్టేషన్ రోడ్డులో నూతనంగా నిర్మించిన న్యాయమూర్తుల క్వార్టర్స్ భవనాన్ని జిల్లా ప్రిన్సిపల్ అండ్ స్పెషల్ జడ్జి అరుణసారిక ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో 11వ అదనపు జిల్లా న్యాయమూర్తి జి.సుబ్రహ్మణ్యం, సీనియర్ సివిల్ జడ్జి వాసుదేవ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొడాలి హరినాథ్, కార్యదర్శి నటరాజు, సీనియర్ న్యాయవాదులు బాజీఖాన్, అంకినీడు ప్రసాద్, నాగేంద్ర, ప్రసాద్‌రెడ్డి, ప్రవీణ్, సూర్య, న్యాయవాద గుమాస్తాల అధ్యక్షుడు గోపాలకృష్ణ పాల్గొన్నారు.

మెగా వైద్య శిబిరం

గుడివాడ, మార్చి 2(ఆంధ్రజ్యోతి): కోతిబొమ్మసెంటర్‌లోని ప్రభావతి గార్డెన్స్‌లో రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ ఆధ్వర్యంలో డాక్టర్ లక్ష్మీపెరుమాళ్ల, ప్రభావతి, చలసాని రాయన్ చౌదరిల జ్ఞాపకార్థం ఆదివారం మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. చినఅవుటపల్లి పిన్నమనేని సిద్ధార్థ వైద్య కళాశాల సహకారంతో 150మందికి వైద్యులు కార్తీక్, బి.బాలకృష్ణ, లక్ష్మి, అశోక్ వైద్య సేవలందించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ కార్యదర్శి జి.కిరణ్‌బాబు, పూర్వ అధ్యక్షుడు ఎ. సుబ్రహ్మణ్యేశ్వరరావు, సీనియర్ సభ్యులు ఎ.జె.ప్రసాద్, వైద్య కళాశాల సిబ్బంది, నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.



ఆస్ట్రేలియా పర్యటన ముగించుకుని గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న ఎమ్మెల్యే వర్ల కుమారరాజాకు స్వాగతం పలుకుతున్న టీడీపీ నాయకులు

ఎమ్మెల్యే కుమార్‌రాజాకు ఘన స్వాగతం

పమిడిముక్కల, మార్చి 2(ఆంధ్రజ్యోతి): ఆస్ట్రేలియాలో 20 రోజుల పర్యటన ముగించుకుని ఆదివారం గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజాకు టీడీపీ నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో ఎదురేగి ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యేకు పలువురు నాయకులు పుష్పగుచ్ఛాలు అందించారు.

కరాటే జాతీయ పోటీల్లో డాక్టర్ కేకేఆర్స్ విద్యార్థి ప్రతిభ



అఖిల్ కార్తికేయను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ లక్ష్మీప్రసాద్

గుడివాడ, మార్చి 2(ఆంధ్రజ్యోతి): చిలకలూరిపేట వేంకటేశ్వర ఆర్యవైశ్య కల్యాణమండపంలో నిర్వహించిన జవహర్‌లాల్ నెహ్రూ మెమోరియల్ ఆల్ ఇండియా కరాటే-డో-చాంపియన్‌షిప్ పోటీల్లో 14 ఏళ్ల లోపు బాలుర వ్యక్తిగత కటా విభాగంలో డాక్టర్ కేకేఆర్స్ గౌతమ్ విద్యార్థి బి.అఖిల్ కార్తికేయ ద్వితీయ స్థానం సాధించాడని ప్రిన్సిపాల్ పి.లక్ష్మీప్రసాద్ తెలిపారు. ఆదివారం కార్తికేయను ఆయన అభినందించారు.

న్యాయమూర్తుల క్వార్టర్స్ ప్రారంభం

గుడివాడ, మార్చి 2(ఆంధ్రజ్యోతి): రైల్వేస్టేషన్ రోడ్డులో నూతనంగా నిర్మించిన న్యాయమూర్తుల క్వార్టర్స్ భవనాన్ని జిల్లా ప్రిన్సిపల్ అండ్ స్పెషల్ జడ్జి అరుణసారిక ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో 11వ అదనపు జిల్లా న్యాయమూర్తి జి.సుబ్రహ్మణ్యం, సీనియర్ సివిల్ జడ్జి వాసుదేవ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొడాలి హరినాథ్, కార్యదర్శి నటరాజు, సీనియర్ న్యాయవాదులు బాజీఖాన్, అంకినీడు ప్రసాద్, నాగేంద్ర, ప్రసాదరెడ్డి, ప్రవీణ్, సూర్య, న్యాయవాద గుమాస్తాల అధ్యక్షుడు గోపాలకృష్ణ పాల్గొన్నారు.

హెల్మెట్ తప్పనిసరి



వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై చంటిబాబు

గుడివాడ రూరల్, మార్చి 2 (ఆంధ్రజ్యోతి): ద్విచక్ర వాహనాలు నడిపే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఎస్సై చంటిబాబు సూచించారు. ఆదివారం వలివర్తిపాడు బైపాస్ రోడ్డులో వాహనదారులను ఆపి నూతన మోటారు వాహనాల చట్టంపై ఆయన అవగాహన కల్పించారు. కార్లు నడిపే వారు సీటుబెల్టు ధరించాలని, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ పత్రాలు దగ్గర ఉంచుకోవాలని సూచించారు. ధ్రువీకరణ పత్రాలు లేనివారిపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

సందడిగా ఏఏఎన్ఎం అండ్ వీవీఆర్ఎస్ఆర్ పాఠశాల వార్షికోత్సవం

గుడ్లవల్లేరు, మార్చి 2(ఆంధ్రజ్యోతి): పిల్లల ఆసక్తిని గుర్తెరిగి వారికి నచ్చిన కోర్సులు చదివించి, ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలని విశ్రాంత ఐఆర్ఎస్ అధికారి తోటపల్లి హిల్ పారడైజ్ సీఈవో కూరపాటి అజయ్‌కుమార్ అన్నారు. ఏఏఎన్ఎం అండ్ వీవీఆర్ఎస్ఆర్ గుడ్లవల్లేరు ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ 37వ వార్షికోత్సవాన్ని సందడిగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా అజయ్‌కుమార్ విచ్చేశారు. చదువులో రాణించిన విద్యార్థులకు నగదు బహుమతులు, ప్రతిభా పరీక్షల్లో విజయం సాధించిన విద్యార్థులకు, వారికి శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులకు నగదు బహుమతులను పంపిణీ చేశారు. చిన్నారుల విచిత్ర వేషధారణలు, నృత్యాభినయాలు అలరించాయి. కార్యక్రమాన్ని యాజమాన్యం చైర్మన్ డాక్టర్ వల్లూరుపల్లి నాగేశ్వరరావు, అధ్యక్షుడు వల్లభనేని సుబ్బారావు, వైస్ ప్రెసిడెంట్ కొడాలి వెంకట కృష్ణారావులు జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. పాఠశాల సెక్రటరీ వల్లూరుపల్లి సత్యనారాయణరావు, ప్రిన్సిపాల్ లీనా సాతులూరి, వైస్ ప్రిన్సిపాల్ జి.ఎం.సత్యబాబు, డైరెక్టర్ నారాయణం శ్రీనివాసమూర్తి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు పి.రాము

మహిళా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

మచిలీపట్నం టౌన్, మార్చి 2 (ఆంధ్రజ్యోతి): మహిళా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు పి.రాము డిమాండ్ చేశారు. మాచవరంలోని సంఘ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా స్థాయి సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి ప్రసంగించారు. మునిసిపాలిటీ, విద్యాశాఖ, సమగ్ర శిక్ష, వ్యవసాయ, పంచాయతీ రాజ్, ఆరోగ్యశాఖల్లోని మహిళా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు. పీఆర్సీ ప్రకటించాలని, డీఏ బకాయిలను విడుదల చేయాలని కోరారు. కార్యదర్శి తోట వరప్రసాద్, కార్యవర్గ సభ్యులు జి.శ్రీనివాస్, రామారావు, సురేష్‌నాయక్, బాలాజీ, జగన్‌మోహనరావు, హుస్సేన్, మహిళా విభాగం అధ్యక్షురాలు శైలజ, కల్పన, రోజ్‌కుమారి తదితరులు పాల్గొన్నారు. రోజ్‌కుమారి, జగన్మోహనరావును ఘనంగా సత్కరించారు.

భక్తిశ్రద్ధలతో..

రంజాన్ ప్రత్యేక ప్రార్థనలు ప్రారంభం

పామర్రు, మార్చి 2(ఆంధ్రజ్యోతి): పవిత్ర రంజాన్ మాస ఉపవాస దీక్షలు పామర్రు పరిధిలోని పలు గ్రామాల్లోని మసీదుల్లో ఆదివారం వేకువజామునుంచి ప్రారంభమయ్యాయి. ఉపవాస దీక్షలు స్వీకరించిన ముస్లింలు మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఇస్లాం మతగురువు అబ్దుల్ ఉప్మీ రంజాన్ మాస విశిష్టతను వివరించారు. పట్టణంలోని చిన్న మసీదు వద్ద గంజి పంపిణీని ప్రారంభించారు. రంజాన్ మాసం చివరి రోజు వరకు రోజూ పంపిణీ చేస్తామని నిర్వాహకులు తెలిపారు.



పామర్రు-గుడివాడ రోడ్డులోని చిన్న మసీదులో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



పామర్రు గ్రామదేవత గంగానమ్మ

నేటి నుంచి గంగానమ్మ జాతర

పామర్రు, మార్చి 2(ఆంధ్రజ్యోతి): గంగానమ్మ వార్షిక జాతర సోమవారం నుంచి ప్రారంభమై ఈనెల తొమ్మిదో తేదీతో ముగుస్తుందని, అమ్మవారి గ్రామ సంచార యాత్రకు అన్ని ఏర్పాట్లు చేశామని ఉత్సవ కమిటీ ఆర్గనైజర్ బొమ్మారెడ్డి రామిరెడ్డి తెలిపారు. పోతురాజుగడెలో అమ్మవారి ఘటం గ్రామంలోని ప్రతి ఇంటికీ వచ్చి భక్తులు సమర్పించే చలి నేవైద్యాలు స్వీకరిస్తుందన్నారు. అమ్మవారు సంచారం చేసే వార్డుల్లో భక్తులు పసుపు, కుంకుమ, కొబ్బరికాయలు, వస్త్రాలతోపాటు వారపోసేందుకు జలబిందెలతో మొక్కులు చెల్లించుకునేందుకు సిద్ధంగా ఉండాలని రామిరెడ్డి సూచించారు. జాతర ప్రశాంతగా జరిగేందుకు కమిటీకి, పోలీసులకు గ్రామస్థులు సహకరించాలని కోరారు.

మినుము పంట నూర్పిళ్లు ప్రారంభం



కూచిపూడిలో యంత్ర సహాయంతో మినుము పంట నూర్పిడి

కూచిపూడి, మార్చి 2(ఆంధ్రజ్యోతి): యంత్రాల సహాయంతో మినుము పంట నూర్పిళ్లకు రైతులు శ్రీకారం చుట్టారు. మొవ్వ, కూచిపూడి, పెదపూడి, కారకంపాడు, కొండవరం గ్రామాల్లో నూర్పిళ్లు ప్రారంభమయ్యాయి. ఎకరాకు నూర్పిడి యంత్రానికి రూ.2,200 చెల్లిస్తున్నామని రైతులు చెబుతున్నారు. యంత్రాల సహాయంతో నూర్పిడి వల్ల సమయంతోపాటు ఖర్చులు తగ్గుతున్నాయంటున్నారు. సంప్రదాయ పద్ధతిలో కూలీలతో మినప పైరును లాగటం, గుట్టలుగా వేయడం, ఎండబెట్టడం వల్ల ఖర్చులు అధికమవుతున్నాయని అంటున్నారు. మరి కొన్ని గ్రామాల్లో మినుము తీతలు ముమ్మరంగా ప్రారంభమయ్యాయి.

రోడ్డు ప్రమాదంలో బాలుడి మృతి

హనుమాన్‌జంక్షన్, మార్చి 2 (ఆంధ్రజ్యోతి): స్థానిక గుడివాడ రోడ్డు ఆరుగొలను వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో బాలుడు దుర్మరణం చెందాడు. జంక్షన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏలూరు జిల్లా గుండుగొలనుకు చెందిన చిగురుపాటి నాగరాజు, అతని భార్య ఇందు, కుమారుడు నేహల్‌పాల్(9) ప్రతి ఆదివారం గుడివాడలోని ఓ చర్చికి వెళుతుంటారు. ఆదివారం ద్విచక్రవాహనంపై ముగ్గురు గుడివాడ వెళుతుండగా ఆరుగొలను సమీపంలో ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సును ఢీకొన్నారు. ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన బాలుడితో పాటు స్వల్ప గాయాలైన బాలుడి తల్లిదండ్రుల్ని 108లో గుడివాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆసుపత్రికి చేరేసరికి బాలుడు మృతి చెందాడు. ఎస్సై వి.సురేశ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రేషన్ బియ్యం సేకరించిన వ్యక్తిపై కేసు

హనుమాన్‌జంక్షన్, మార్చి 2(ఆంధ్రజ్యోతి): పేదల రేషన్ బియ్యాన్ని సేకరించి అనధికారికంగా రవాణా చేసేందుకు ప్రయత్నించిన వ్యక్తిపై జంక్షన్ పీఎస్‌లో కేసు నమోదు అయ్యింది. జంక్షన్ పరిధిలోని కొయ్యూరులో ఏలూరు జిల్లాకు చెందిన మలవల్లి రాంబాబు రేషన్ బియ్యం సేకరించి రవాణా చేసేందుకు శనివారం రాత్రి ప్రయత్నిస్తుండగా గ్రామస్తులు బాపులపాడు పీడీఎస్ డీటీ ప్రధాన్‌కు సమాచారం అందించారు. దీంతో డీటీ ప్రధాన్, ఆర్ఐ సుబ్రహ్మణ్యం అతనిని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి 33 బస్తాల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. గ్రామంలోని రేషన్ డీలర్ వద్ద బియ్యాన్ని భద్రపరిచారు.

ఎండీయూ వ్యవస్థను రద్దు చేయాలి

సీఎం చంద్రబాబుకు రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాగిత కొండ వినతి

ఉయ్యూరు, మార్చి 2 (ఆంధ్రజ్యోతి): ప్రజా పంపిణీ వ్యవస్థలో ప్రభుత్వానికి భారమైన ఎండీయూ వ్యవస్థను రద్దుచేసి తిరిగి రేషన్ డీలర్ల ద్వారా కార్డుదారులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసే అవకాశం కల్పించాలని ఆంధ్రప్రదేశ్ రేషన్ డీలర్ల సంక్షేమం సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాగిత కొండ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కోరారు. ఉయ్యూరులో ఆదివారం టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వైవీబీ రాజేంద్రప్రసాద్ కుమార్తె నిశ్చయ తాంబూలాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి విచ్చేశారు. ఈ సందర్భంగా సీఎంకు కొండా వినతిపత్రం, సంఘం డైరీని అందజేశారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ఆహారభద్రత చట్టంలో రేషన్ డీలర్లు, కార్డుదారులు మాత్రమే ఉన్నారని గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఎండీయూ వ్యవస్థ ప్రభుత్వానికి భారంగా తయారైందని అన్నారు. 2014- 2019 మధ్య రేషన్ డీలర్ల ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని కందిపప్పుకు అప్పు సౌకర్యం కల్పించారని ప్రస్తుతం కూడా అప్పు సౌకర్యం పునరుద్ధరించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.



సీఎం చంద్రబాబుకు వినతిపత్రం అందజేస్తున్న రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు కొండ

కొండెక్కిన మటన్, చేపల ధరలు

● బర్డ్ ఫ్లూ భయం ● వెలవెలబోతున్న చికెన్ సెంటర్లు

(ఆంధ్రజ్యోతి-అవనిగడ్డ): బర్డ్‌ఫ్లూ భయంతో అవనిగడ్డ నియోజకవర్గంలో చికెన్ అమ్మకాలు దారుణంగా పడిపోయాయి. మటన్ ధర కిలో వ్యాపారులు రూ.1000లకు పెంచేశారు. మత్స్య ఉత్పత్తులపైనా బర్డ్ ఫ్లూ ప్రభావం భారీగా పడింది. నిన్నమొన్నటి వరకు కిలో మేవ చేపల ధర రూ.250 నుంచి రూ.300 మధ్య పలికేది. వారం రోజులుగా కిలో మేవ చేప రూ.350 నుంచి 400 మధ్య పలుకుతోంది. పండుగప్ప ఇంతకు ముందు రూ.400కే దొరికేది. నేడు రూ.500 దాటింది. చెరువులో పండే బొచ్చె, శీలావతి, రాగండి చేపల ధరలు రూ.250 నుంచి రూ.300 వరకు పెరిగింది. బర్డ్ ఫ్లూ భయంతో చికెన్ ధరలను భారీగా తగ్గించినప్పటికీ అమ్మకాలు ఉండటం లేదని చికెన్ సెంటర్ వ్యాపారులు వాపోతున్నారు. గత నెలలో చికెన్ ధర రూ.250లోపు పలుకగా, బర్డ్ ఫ్లూతో రూ.120కి పడిపోయింది. మళ్లీ ధర రూ.150కి పెరిగినా ఆదివారం అమ్మకాలు పడిపోయాయి. ఒక్కొక్క చికెన్ షాపు యజమానికి గతంలో 100 కిలోల నుంచి 300 కిలోల మేర విక్రయాలు సాగించే వారు. బర్డ్ ఫ్లూ కారణంగా అమ్మకాలు పది కిలోలు కూడా దాటడం లేదని, కూలి డబ్బు గిట్టుబాటు కావడం లేదని చికెన్ సెంటర్ల యజమానులు వాపోతున్నారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న హిల్ ప్యారడైజ్ స్పోర్ట్స్ ఇన్‌చార్జి కిషోర్

క్రీడా స్ఫూర్తితో రాణించాలి

గన్నవరం, మార్చి 2 (ఆంధ్రజ్యోతి) : క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో రాణించాలని హిల్ ప్యారడైజ్ స్పోర్ట్స్ ఇన్‌చార్జి కిషోర్ అన్నారు. కేసరపల్లి వెటర్నరీ కళాశాలలో హిల్ ప్యారడైజ్, హెచ్‌సీఎల్ సంయుక్త ఆధ్వర్యంలో రెండు రోజుల నుంచి ఉమ్మడి కృష్ణాజిల్లా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నిర్వహిస్తున్న క్రీడాపోటీలు ఆదివారంతో ముగిశాయి. విద్యార్థుల్లో క్రీడాప్రతిభను వెలికితీసేందుకు పోటీలు నిర్వహించినట్లు కిషోర్ తెలిపారు. సూరంపల్లి జడ్పీ హైస్కూల్ విద్యార్థులకు కబడ్డీలో రన్నర్స్, లాంగ్ జంప్, క్యారమ్స్‌లో విన్నర్స్, జావలింగ్, 100 మీటర్ల పరుగు పందెంలో బ్రౌంజ్ మెడల్స్ వచ్చినట్లు పీడీ శాంతి కిరణ్ తెలిపారు. స్థానిక బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు సౌత్‌జోన్ క్రీడలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం డి.ఝాన్సీరాణి, తెలిపారు. పీడీలు గీత, కృష్ణ ప్రియ పాల్గొన్నారు.

నాటుసారా రహిత జిల్లాగా తీర్చిదిద్దుదాం


● సహకరించాలని ప్రజలకు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ భార్గవ్ పిలుపు

మచిలీపట్నం టౌన్, మార్చి 2 (ఆంధ్రజ్యోతి): కృష్ణాను నాటుసారా రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రజలు సహకరించాలని అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ భార్గవ్ పిలుపునిచ్చారు. జిల్లా ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో అక్టోబరు నుంచి ఫిబ్రవరి వరకు బెల్టుషాపులపై నిర్వహించిన దాడుల్లో 347 కేసులు నమోదు చేసి 354 మంది నిందితులను అరెస్టు చేసినట్లు భార్గవ్ తెలిపారు. 1,134 లీటర్ల మద్యాన్ని, 79 లీటర్ల బీరు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. 119 నాటుసారా కేసుల్లో కేసుల్లో 62 మందిని అరెస్టు చేసి 452 లీటర్ల సారా, 25,700 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశామన్నారు. నాన్ నోటిపై లిక్కర్‌కు చెందిన ఆరు కేసులను రిజిష్టర్ చేసి 133 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు.

యోగా జాతీయ పోటీలకు రమేష్, స్వర్ణలత



కె.స్వర్ణలత, స్కూల్ అసిస్టెంట్



ఎస్.రమేష్, సీనియర్ ఆడిటర్

మచిలీపట్నం టౌన్, మార్చి 2 (ఆంధ్రజ్యోతి): చండీఘర్‌లో మార్చి 5 నుంచి 8వ తేదీ వరకు జరిగే జాతీయ యోగా పోటీలకు మచిలీపట్నం నుంచి సీనియర్ ఆడిటర్ ఎస్.రమేష్, తాళ్లపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్ స్కూల్ అసిస్టెంట్ కె.స్వర్ణలత ఎంపికయ్యారు. జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభను ప్రదర్శించి జాతీయ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు, యోగా గురువులు రమేష్, స్వర్ణలతకు అభినందనలు తెలిపారు.



స్వామి దర్శనం కోసం బారులు తీరిన భక్తులు

మోపిదేవి ఆలయంలో భక్తుల రద్దీ

● ఆదివారం ఒక్క రోజే రూ.8.70 లక్షల ఆదాయం

మోపిదేవి, మార్చి 2 (ఆంధ్రజ్యోతి): మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయం ఆదివారం అధిక సంఖ్యలో విచ్చేసిన భక్తులతో కిటకిటలాడింది. భక్తులు స్వామి దర్శనానికి బారులు తీరారు. నాగపుట్టలో పాలుపోసి స్వామిని దర్శించుకుని విశేష పూజలు చేశారు. నాగవల్లి వృక్షం వద్ద ముడుపులు కట్టి మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఆదివారం స్వామికి ప్రత్యేకం కావటంతో ఒక్కరోజే రూ.8,70,612 వివిధ సేవా రుసుముల ద్వారా ఆదాయం వచ్చినట్లు ఈవో తెలియజేశారు.

హంసలదీవి బీచ్ వెలవెల

కోడూరు, మార్చి 2 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుతం పెరిగిన ఉష్ణోగ్రతల కారణంగా హంసలదీవి సముద్రతీరం వద్ద సందర్శకుల జాడ కరువై వెలవెలబోయింది. ఆదివారం సెలవు కావటంతో అనేక ప్రాంతాల నుంచి పర్యాటకులు సముద్ర తీరం వద్దకు కుటుంబసమేతంగా వచ్చి గతంలో సరదాగా గడిపేవారు. ప్రస్తుతం అధిక ఉష్ణోగ్రత కారణంగా పర్యాటకులు సముద్ర తీరం వద్దకు వచ్చేందుకు ఆసక్తి చూపటం లేదని స్థానికులు చెబుతున్నారు. తీరం వెంబడి మెరైన్ పోలీసులు గస్తీ నిర్వహించారు.

శిష్టకర్ణ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా అక్కుమహంతి రాజా



మచిలీపట్నం టౌన్, మార్చి 2 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్టకర్ణ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా టీడీపీ నాయకుడు అక్కుమహంతి రాజా ఎన్నికయ్యారు. విశాఖపట్నం డాబా గార్డెన్స్‌లో ఆదివారం జరిగిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా అక్కుమహంతి రాజా, ప్రధాన కార్యదర్శిగా ఎం.గౌరీశంకర్, కోశాధికారిగా బి. రాధాకుమారి ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారి పి.రామచంద్రరావు, ఎస్.వి.ఎస్.శర్మ, ఎన్.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల్లో వివిధ జిల్లాల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	115, 124, 135
చికెన్ విత్ స్కిన్	220
చికెన్ స్కిన్‌లెస్	230

నెక్ కోడిగుడ్డు ధర (100)
విజయవాడ జోన్ రైతు ధర రూ.450


ఎస్.రమేష్, సీనియర్ ఆడిటర్

జాతీయ యోగా పోటీలకు రమేష్, స్వర్ణలత

మచిలీపట్నం టౌన్, మార్చి 2 (ఆంధ్రజ్యోతి) : చండీఘర్‌లో మార్చి 5 నుంచి 8వ తేదీ వరకు జరిగే జాతీయ యోగా పోటీలకు మచిలీపట్నం నుంచి సీనియర్ ఆడిటర్ ఎస్.రమేష్, తాళ్ళపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్ స్కూల్ అసిస్టెంట్ కె. స్వర్ణలత ఎంపికయ్యారు. జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభను ప్రదర్శించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు, యోగా గురువులు రమేష్, స్వర్ణలతలకు అభినందనలు తెలిపారు.


కె. స్వర్ణలత, స్కూల్ అసిస్టెంట్

చల్లపల్లి ప్రధాన రహదారికి మహర్దశ


చల్లపల్లిలో చకచకా జరుగుతున్న ప్రధాన రహదారికి తారువేసే పనులు

చల్లపల్లి, మార్చి 2 (ఆంధ్రజ్యోతి) : అడుగడుగునా అధ్వానంగా, గోతులమయంగా మారిన చల్లపల్లి ప్రధాన రహదారికి మహర్దశ పట్టింది. కూటమి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయించటంతో గ్రామాల్లో రహదారులు మరమ్మతులకు నోచుకుంటున్నాయి. పాత ఆంధ్రాబ్యాంకు సెంటరు, విజయవాడ రోడ్, ఎన్టీఆర్ పార్కు సెంటరు తదితర ప్రాంతాల్లో రహదారికి మరమ్మతులు చేస్తున్నారు. గోతులమయంగా మారిన చోట పాత రోడ్డును ఎక్స్‌కవేటర్‌తో తొలగించి పెద్దకంకర పోసి రోలింగ్, వాటరింగ్ చేసిన అనంతరం తారు, చిప్స్ మిశ్రమంతో లేయర్ వేస్తున్నారు. చిన్నచిన్న గోతులున్న చోట్ల గోతులుపూడ్చి రహదారి మొత్తం తారు వేసి కొత్తగా లేయర్ వేస్తున్నారు. రూ.40లక్షల నిధులతో రెండు కిలోమీటర్ల మేర చల్లపల్లిలో మరమ్మతు పనులు జరుగుతున్నట్లు ఆర్ అండ్ బి డీఈ ఎం.రమేష్ తెలిపారు.


కోసూరువారిపాలెం వద్ద రహదారి అభివృద్ధి పనులు చేస్తున్న కార్మికులు

రూ.50 లక్షలతో రహదారులకు మరమ్మతులు

మోపిదేవి, మార్చి 2 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న ఆర్ అండ్ బి రహదారులకు రూ.50 లక్షలతో మరమ్మత్తులు వేగవంతంగా జరుగుతున్నాయి. మోపిదేవి ప్రధాన రహదారి నుంచి కోసూరువారిపాలెం వరకు రూ.30 లక్షలు, వెంకటాపురం నుంచి చల్లపల్లి హైవే వరకు రూ.20 లక్షలు ఆర్ అండ్ బి నిధులతో రహదారి మరమ్మతు పనులను అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ చొరవతో చేపట్టినట్లు డీఈ ఎం.రమేష్ తెలియజేశారు. ప్రస్తుతం కోసూరువారిపాలెం వద్ద జరుగుతున్న మరమ్మత్తు పనులను డీఈ ఆదివారం పరిశీలించారు.


స్వామివారి దర్శనం కోసం బారులు తీరిన భక్తులు

మోపిదేవి ఆలయంలో భక్తుల రద్దీ
ఆదివారం ఒక్క రోజే రూ.8.70 లక్షల ఆదాయం

మోపిదేవి, మార్చి 2 (ఆంధ్రజ్యోతి) : మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయం ఆదివారం అధిక సంఖ్యలో విచ్చేసిన భక్తులతో కిటకిటలాడింది. భక్తులు స్వామివారి దర్శనానికి బారులు తీరారు. నాగపుట్టలో పాలుపోసి స్వామివారిని దర్శించుకుని విశేష పూజలు చేశారు. నాగవల్లి వృక్షం వద్ద ముడుపులు కట్టి మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఆదివారం స్వామివారికి ప్రత్యేకం కావటంతో ఒక్కరోజే రూ.8,70,612 వివిధ సేవా రుసుముల ద్వారా ఆదాయం వచ్చినట్లు ఈవో తెలియజేశారు.


సంపటాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

వైభవంగా సంపటాలమ్మ వార్షికోత్సవం

చల్లపల్లి, మార్చి 2 (ఆంధ్రజ్యోతి) : చల్లపల్లి గ్రామదేవత సంపటాలమ్మ 26వ వార్షికోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. వేదపండితులు ఘంటసాల శతానందశాస్త్రి, ఆలయ పూజారి చల్లపల్లి కోటేశ్వరరావు దంపతులు, అమ్మవారికి విశేష అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులు సమర్పించుకున్నారు. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. ఆలయ కమిటీ పెద్దలు యడ్ల మధుసూదనరావు, లంక కొండలు, రావులపల్లి వెంకటేశ్వరరావు, గొర్రెపాటి పిచ్చేశ్వరరావు, వేముల శేషగిరిరావు, విన్నకోట శంకర్, కొల్లిపర సాంబశివరావు, గొరిపర్తి మోహనరావులు ఆలయ మర్యాదలతో ఎమ్మెల్యే మండలిని సత్కరించారు. సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, వైసీఎంపీపీ మోర్ల రాంబాబు, ఉపసర్పంచ్ ముమ్మనేని నాని, టీడీపీ నేతలు రావి చిట్టి, వేముల హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు. సుమారు ఏడువేల మంది భక్తులకు అన్నసమారాధన జరిగింది.



నాదెళ్లవారిపాలెంలో శివనాగేంద్రస్వామి ఉత్సవం

చల్లపల్లి, మార్చి 2 (ఆంధ్రజ్యోతి) : నడకుదురు శివారు నాదెళ్లవారిపాలెంలో శివనాగేంద్రస్వామి 37వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఆలయ పూజారి జంపాన బాబూరావు ప్రత్యేక పూజలు చేశారు. వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన భక్తులు పుట్టలో పాలుపోసి, నాగేంద్రస్వామి, అమ్మవార్లకు పూజలు జరిపారు. పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు, భజనలు జరిగాయి. మూడు వేలమంది భక్తులకు అన్నసమారాధన జరిగింది.



వైభవంగా సూర్యనారాయణస్వామి శాంతి కల్యాణం

అవనిగడ్డ రూరల్, మార్చి 2 (ఆంధ్రజ్యోతి) : వేకనూరులో సూర్యానారాయణ స్వామి శాంతి కల్యాణం వైభవంగా జరిగింది. పాకలపాటి రాము బ్రహ్మత్వంలో పండ్రాజు మాధవప్రసాద్ - స్వరూప కళ్యాణి దంపతులు, వరికూటి రామాంజనేయులు - నాగలక్ష్మి దంపతులు పీటల మీద ఆశీనులు, అర్చకులు మంగళసూత్రాలను భక్తులకు చూపించి కల్యాణ క్రతువు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త తుంగల వీరవసంతరావు - ఇందిరా దంపతులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. అనంతరం అన్నదానం జరిగింది.


మాట్లాడుతున్న జిల్లా ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పి.రాము

మహిళా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

మచిలీపట్నం టౌన్, మార్చి 2 (ఆంధ్రజ్యోతి) : మహిళా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని జిల్లా ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పి. రాము డిమాండ్ చేశారు. మాచవరంలోని సంఘ కార్యాలయంలో జరిగిన జిల్లా స్థాయి సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి ప్రసంగించారు. మునిసిపాలిటీ, విద్యా శాఖ, సమగ్ర శిక్ష, వ్యవసాయ, పంచాయతీ రాజ్, ఆరోగ్యశాఖల్లోని మహిళా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు. పీఆర్సీ ప్రకటించాలని, డీఏ బకాయిలను విడుదల చేయాలని కోరారు. కార్యదర్శి తోట వరప్రసాద్, కార్యవర్గ సభ్యులు జి. శ్రీనివాస్, రామారావు, సురేష్‌నాయక్, బాలాజీ, జగన్ మోహనరావు, హుస్సేన్, మహిళా విభాగం అధ్యక్షురాలు శైలజ, కల్పన, రోజీకుమారి తదితరులు పాల్గొన్నారు. రోజీకుమారి, జగన్ మోహనరావులను ఘనంగా సత్కరించారు.



వైభవంగా రామలింగేశ్వరస్వామి శిఖర ప్రతిష్ఠ

గూడూరు, మార్చి 2 (ఆంధ్రజ్యోతి) : గూడూరు గంగా పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయ శిఖర ప్రతిష్ఠ ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది. ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక దర్శనం అనంతరం వేదా శీర్వచనం, తీర్థప్రసాదాలు అందజేశారు. భారీ అన్నసమారాధన జరిగింది. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పోసినవారిపాలెం లోని విఘ్నేశ్వర ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్ఠలో ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ పాల్గొన్నారు. జనసేన నాయకులు పంచకర్ల సురేష్, మండల టీడీపీ అధ్యక్షుడు పోతన స్వామి, అన్నం హరిరామకృష్ణ, గోపీ నాగబాబు, కాసగాని శ్రీను, ఎస్ఏ బేగ్, పోతన రామోజీ, సిరివెళ్ళ శ్రీను, గొరిపర్తి ఫణి, నాగమురళి, వాకా శ్రీను, గంజాల గోవర్ధన్, గొరిపర్తి శేఖర్, సుబ్రహ్మణ్యం, మారయ్య, రాసంశెట్టి శివరావు, భక్తులు పాల్గొన్నారు.



మహిళా పోలీసులకు యోగా శిక్షణ

మచిలీపట్నం టౌన్, మార్చి 2 (ఆంధ్రజ్యోతి) : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వారం రోజుల పాటు దిశ సీఐ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం మహిళా పోలీసు లకు యోగా శిక్షణా తరగతులు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ యోగసభ సహకారంతో పోలీసు పరేడ్ గ్రౌండ్‌లోని సమావేశపు హాలులో నిర్వహించిన ఈ యోగా శిక్షణా తరగతుల్లో మహిళా పోలీసులకు భ్రామరీ ప్రాణాయామం, బస్త్రిక ప్రాణాయామంలతో పాటు వృక్షాసనం, మయూరాసనం, సూర్య నమస్కారాలపై యోగా మాస్టర్ మద్దాల చింతయ్య శిక్షణా తరగతులు నిర్వహించారు. పోలీసులు మానసిక, శారీరక వత్తిడి నుంచి ఎలా దూరమవ్వాలో మెలకువలు వివరించారు.



ఏపీ శిష్టకర్ణ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా అక్కుమహంతి రాజా

మచిలీపట్నం టౌన్, మార్చి 2 (ఆంధ్రజ్యోతి) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్టకర్ణ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా టీడీపీ నాయకుడు అక్కుమహంతి రాజా ఎన్నికయ్యారు. విశాఖపట్నం డాబా గార్డెన్స్‌లో ఆదివారం జరిగిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా అక్కుమహంతి రాజా, ప్రధాన కార్యదర్శిగా ఎం. గౌరీశంకర్, కోశాధికారిగా బి. రాధాకుమారి ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారి పి. రామచంద్రరావు, ఎస్.వి.ఎస్.శర్మ, ఎన్. వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల్లో వివిధ జిల్లాల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

నాటుసారా రహిత జిల్లా చేస్తాం : భార్గవ

మచిలీపట్నం టౌన్, మార్చి 2 (ఆంధ్రజ్యోతి) : కృష్ణాను నాటుసారా రహిత జిల్లా చేసేందుకు ప్రజలు సహకరించాలని అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ భార్గవ్ కోరారు. జిల్లా ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో అక్టోబరు నుంచి ఫిబ్రవరి వరకు బెల్టుషాపులపై జరిగిన దాడుల్లో 347 కేసులు నమోదు చేసి 354 మంది నిందితులను అరెస్టు చేసినట్లు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ భార్గవ్ తెలిపారు. 1134 లీటర్ల మద్యాన్ని, 79 లీటర్ల బీరు స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు. 119 నాటు సారా కేసుల్లో కేసుల్లో 62 మందిని అరెస్టు చేసి 452 లీటర్ల సారా, 25,700 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశామన్నారు. నాన్ నోటిపై లిక్కర్‌కు చెందిన ఆరు కేసులను రిజిష్టర్ చేసి 133 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు.

గోశాల నిర్మాణానికి విరాళం

పెడన, మార్చి 2 (ఆంధ్రజ్యోతి) : హిందూ బంధువుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పెడనలో గోశాల నిర్మాణానికి చంద్రమౌళి ధార్మిక్ సేవా ట్రస్టు నిర్వాహకుడు మన్నెం అచ్యుతనాగ, యోగిత శ్రీ స్వాతి దంపతుల కుమారుడు మన్నెం చంద్రమౌళి రూ.31,001 విరాళం ఇచ్చారు. గోశాల నిర్మాణ కమిటీ సారథి నాదెళ్ల కోటేశ్వరరావు (కోటి)కి విరాళాన్ని అందజేశారు.

కొండెక్కిన మటన్, చేపల ధరలు
● బర్డ్ ఫ్లూ భయం ● వెలవెలబోతున్న చికెన్ సెంటర్లు

(ఆంధ్రజ్యోతి-అవనిగడ్డ) : బర్డ్‌ఫ్లూ భయంతో అవనిగడ్డ నియోజకవర్గంలో చికెన్ అమ్మకాలు దారుణంగా పడిపోయాయి. మటన్ ధర కిలో వ్యాపారులు రూ.1000 లకు పెంచేశారు. మత్స్యసంపద ధరలపై కూడ బర్డ్ ఫ్లూ ప్రభావం భారీగా పడింది. నిన్నమొన్నటి వరకు కిలో మేవ చేపల ధర రూ.250 నుంచి రూ.300ల మధ్య నడుమ పలుకగా, గడిచిన వారం రోజులుగా కిలో మేవ చేప రూ.350 నుంచి 400 మధ్య పలుకుతోంది. పండుగప్ప చేపలు ఇంతకు ముందు రూ.400లకే లభించే పరిస్థితి ఉండగా, నేడు వాటి ధర రూ.500 దాటింది. చెరువులో పండే బొచ్చె, శీలావతి, రాగండి చేపల ధరలు రూ.250 నుంచి రూ.300 వరకు పెరిగింది. బర్డ్ ఫ్లూ భయంతో చికెన్ ధరలను భారీగా తగ్గించినప్పటికీ అమ్మకాలు ఉండటం లేదని చికెన్ సెంటర్ వ్యాపారులు వాపోతున్నారు. గత నెలలో చికెన్ ధర రూ.250లోపు పలుకగా, బర్డ్ ఫ్లూతో రూ.120కి పడిపోయింది. మళ్లీ ధర రూ.150కి పెరిగినా ఆదివారం అమ్మకాలు పడిపోయాయి. ఒక్కొక్క చికెన్ షాపు యజమానికి గతంలో 100 కిలోల నుంచి 300ల కిలోల మేర విక్రయాలు సాగించే పరిస్థితి ఉండగా, బర్డ్ ఫ్లూ కారణంగా అమ్మకాలు పది కిలోలు కూడా దాటడం లేదని, కూలి డబ్బు గిట్టుబాటు కావడం లేదని చికెన్ సెంటర్ల యజమానులు వాపోతున్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన



మచిలీపట్నం టౌన్, మార్చి 2 (ఆంధ్రజ్యోతి) : గాంధీబొమ్మ సెంటర్‌లో మధు సూపర్ స్పెషాలిటీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి స్పందన లభించింది. 300 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎం. మధుసూధనరావు, డాక్టర్ ఆర్. నాగమౌనిక, డాక్టర్ బోలెం భార్గవి, డాక్టర్ సాగర్, డాక్టర్ తూమాటి షణ్ముఖ్, డాక్టర్ కొడాలి రమ్యశ్రీ, డాక్టర్ జి. నందిని పరీక్షలు నిర్వహించారు.

సూర్యభగవానుడికి ప్రత్యేక పూజలు

మచిలీపట్నం టౌన్, మార్చి 2 (ఆంధ్రజ్యోతి) : కన్యకా పరమేశ్వరీ దేవాలయంలోని సూర్యభగవానుడికి ఆదివారం ప్రత్యేక పూజలు జరిపారు. మామిడి మురళీకృష్ణ, మోటమర్రి బాబాప్రసాద్, బైసాని హయగ్రీవరావు, ఉడత్తు కిషోర్, తాడేపల్లి మెహర్ బాబా తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు హెల్పింగ్ హ్యాండ్స్ సాయం

గూడూరు, మార్చి 2 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని ముదిరాజ్‌పాలెంకు చెందిన పేరే నాగబాబు (30) ఆదివారం మృతి చెందాడు. మల్లవోలుకు చెందిన హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ నాగబాబు అంత్యక్రియల నిమిత్తం రూ. 5వేల ఆర్థిక సాయం అందజేశారు. అంతర్జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ యూత్ ప్రెసిడెంట్ పడవల మోహన్‌త్రినాథ్, సుబ్రహ్మణ్యం, జయరాజు, నెలబాలుడు, హెల్పింగ్ హ్యాండ్స్ ప్రతినిధులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.


యాసం చిట్టిబాబుకు శుభాకాంక్షలు తెలుపుతున్న అభిమానులు

ఘనంగా యాసం చిట్టిబాబు జన్మదిన వేడుక

అవనిగడ్డ, మార్చి 2 (ఆంధ్రజ్యోతి) : మండల టీడీపీ అధ్యక్షుడు, నియోజకవర్గంలో విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహించే యాసం చిట్టిబాబు జన్మదిన వేడుకను ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. అవనిగడ్డ స్పోర్ట్స్ క్లబ్ వద్ద ఆయన అభిమానులు కేక్ కత్తిరించి అనంతరం భారీ ర్యాలీ నిర్వహించారు. యాసం చిట్టిబాబుకు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఆరు మండలాలకు చెందిన యాసం చిట్టిబాబు అభిమానులు ఈ కార్య పాల్గొన్నారు.

చేనేత కార్మికురాలికి మానవత సాయం


లక్ష్మికి సాయం అందిస్తున్న మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు

పెడన, మార్చి 2 (ఆంధ్రజ్యోతి) : అనారోగ్యానికి గురై మంచానికే పరిమితమైన నిరుపేద వృద్ధ చేనేత కార్మికురాలు మెట్ల లక్ష్మికి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆదివారం ఆర్థిక సాయం, రెండు నెలలకు సరిపడా నిత్యావసర వస్తువులు అందజేసింది. సంస్థ అధ్యక్షుడు మట్టా రాధాకృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి ఊటుకూరి సుబ్బారావు, కోశాధికారి కాగిత సాంబశివరావు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో ఎస్సీల సంక్షేమానికి పెద్దపీట

నాగాయలంక, మార్చి 2 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర బడ్జెట్‌లో ఎస్సీలకు రూ.20 వేల కోట్లకు పైగా కేటాయించినందుకు మండల తెలుగు యువత అధ్యక్షులు మేడికొండ విజయ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌కి, కూటమి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. బడ్జెట్ కేటాయింపులతో ఎస్సీ కుటుంబాలు ఆర్థికంగా బలోపేతం అవుతాయన్నారు.

డీఆర్‌డీఏ పీడీ ఆధ్వర్యంలో పింఛన్ల పంపిణీ



అవనిగడ్డ, మార్చి 2 (ఆంధ్రజ్యోతి) : డీఆర్‌డీఏ పీడీ సాయిబాబు నేతృత్వంలో అవనిగడ్డ పంచాయతీ సిబ్బంది పంచాయతీ పరిధిలో నడవలేని స్థితిలో ఉన్న వృద్ధులు, వికలాంగుల ఇంటికి వెళ్లి పింఛన్లను పంపిణీ చేశారు. శనివారం పింఛన్ పొందలేకపోయిన వారికి పీడీ సాయిబాబు, ఈవోపీఆర్డీ అరుణ, పంచాయతీ కార్యదర్శి అనిత ఇళ్లకు వెళ్లి పింఛన్లను అందజేశారు.

దళితవాడల్లోని దేవాలయాలను అభివృద్ధి చేయాలి

అవనిగడ్డ రూరల్, మార్చి 2 (ఆంధ్రజ్యోతి) : జిల్లా వ్యాప్తంగా దళితవాడల్లోని దేవా లయాలను అభివృద్ధి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని విశ్వహిందూ జిల్లా మఠ్ మందిర సహ ప్రముఖ్ అన్నపరెడ్డి కృష్ణ అన్నారు. వేకనూరులో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లోని హిందూ దేవాలయాలు జీర్ణదశలో ఉన్నాయన్నారు. దేవాలయాలకు అవసరమైన మరమ్మతులు నిర్వహించటానికి, నిర్వహణకు దళితవాడల్లోని కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. మరుగుపడిన దేవాలయాల అభివృద్ధికి కమిటీలను పునరుద్ధరించి అవసరమైన చర్యలను వెంటనే చేపట్టాలని ఆయన కోరారు.

శ్మశాన వాటికలో షెడ్డు నిర్మాణం పూర్తి



అవనిగడ్డ రూరల్, మార్చి 2 (ఆంధ్రజ్యోతి) : వేకనూరు శ్మశాన వాటికలో షెడ్డు నిర్మాణం పూర్తి చేశారు. జిల్లా పరిషత్ నిధులు రూ.5 లక్షలు కేటాయించటంతో ఉప సర్పంచ్ తుంగల మురళీకృష్ణ ఆధ్వర్యంలో షెడ్డు నిర్మాణ పనులను పూర్తి చేశారు.

హంసలదీవి బీచ్ వెలవెల

కోడూరు, మార్చి 2 (ఆంధ్రజ్యోతి) : ప్రస్తుతం పెరిగిన ఉష్ణోగ్రతల కారణంగా హంసలదీవి సముద్రతీరం వద్ద సందర్శకుల జాడ కరువై వెలవెలబోయింది. ఆదివారం సెలవు దినం కావటంతో అనేక ప్రాంతాల నుంచి పర్యాటకులు సముద్ర తీరం వద్దకు కుటుంబసమేతంగా వచ్చి గతంలో సరదాగా గడిపేవారు. ప్రస్తుతం అధిక ఉష్ణోగ్రత కారణంగా పర్యాటకులు సముద్ర తీరం వద్దకు వచ్చేందుకు ఆసక్తి చూపటం లేదని స్థానికులు చెబుతున్నారు. తీరం వెంబడి మెరైన్ పోలీసులు గస్తీ నిర్వహించారు.